
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 21, జనవరి 2025 | 16 పేజీలు







2వ పేజీలో...

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలు

**కలెక్టర్ ఇలా త్రిపాటి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 20
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న

# రోడ్డెక్కనున్న..ఎలక్ట్రికల్ బస్సులు

## త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకి ఎలక్ట్రిక్ బస్సులు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఇప్పటికే తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ వినూత్న కార్యక్రమాలను పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో బస్సులు నడపకపోయినప్పటికీ పట్టణ ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో బస్సులు నడుపుతూ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సూపర్ ఎక్స్ప్రెస్, సెమీ లగ్జరీ, డీలక్స్, గరుడ తదితర బస్సులను నడుపుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. బస్సుల్లో ప్రయాణించేందుకు రాయితీ సౌకర్యాలను సైతం కల్పించిన సంగతి తెలిసిందే. ప్రయాణికులను ఆకర్షించే పథకాలను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు కూడా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం డీజిల్ తో బస్సులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పర్యావరణం కొంతమేరకు కలుషితమవుతుంది. దీంతో పర్యావరణ సహిత ఇంధనంతో వాహనాలను నడిపించాలని ఉద్దేశంతో ప్రభుత్వము ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి నడిపేందుకు సన్నాహాలు చేస్తుంది.

**చార్జింగ్ పాయింట్ల ఏర్పాటుకు చర్యలు**

**రానున్న 136 ఎలక్ట్రిక్ బస్సులు**

త్వరలో ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు. మరో నాలుగు మాసాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రోడ్లపైకి ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఎలక్ట్రిక్ బస్ సర్వీసులను ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు 136 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించారు. సూర్యాపేట జిల్లాకు 64 బస్సులు, నల్లగొండ జిల్లాకు 72 బస్సులు మొత్తం 136 బస్సులు కేటాయించారు. చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఆ తర్వాత ఎలక్ట్రిక్ బస్సు లు రహదారుల పైకి రానున్నాయి. నల్లగొండ సూర్యాపేటలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ముందుగా నల్లగొండ

2 లో..




2 లో..

# ఉపాధి లేదు.. భరోసా రాదు

భువనగిరి, ప్రభాతవార్త :

వలసలను నివారించే ఉపాధి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజానీకానికి అందని ద్రాక్షలా తయారయ్యాయి. చేతి నిండా పని లభించడంతో పాటు అందుబాటులోనే ఉపాధి లభిస్తుండడంతో అనేక కుటుంబాలు వలస పయనాలకు చెక్ పెడుతూ పల్లెల్లోనే జీవనం గడుపుతున్న పల్లె ప్రజానీకానికి మున్సిపాలిటీల ఏర్పాటుతో ఉపాధి హామీ పథకాన్ని ఊడ్చేసింది. అటు ఉపాధి దక్కకపోవడమే కాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్ దక్కకుండా పోవడంతో నూతనంగా ఏర్పడ్డ మోత్కూరు మున్సిపాలిటీల్లో విలీనమైన భుజలాపురం, కొండగడప ప్రజానీకం ఉసూరుమంటుంది. 2018 ఆగస్టు 2కు ముందు మోత్కూరు మున్సిపాలిటీ మేజర్ గ్రామపంచాయతీగా ప్రజలకు సేవలందించడంతో పాటు దీనిలో విలీనమైన

-మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల దుస్థితి
-అందని ద్రాక్షలా సంక్షేమ ఫలాలు
-ఉసూరుమంటున్న పల్లె ప్రజానీకం

2 లో..






2వ పేజీలో...

## దేవాలయ అభివృద్ధికి కృషి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 20
నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి వెంకటరెడ్డి ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ

## ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి, జనవరి 20 ప్రభాతవార్త:
అర్హులై ఉండి జాబితాలో లేని వారు గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చుని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. సోమవారం మినీ మీటింగ్ హల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ప్రత్యేక 2లో.

## రోడ్డెక్కనున్న ఎలక్ట్రిక్ బస్సులు

**(మొదటి పేజీ తరువాయి..)**

సూర్యాపేట నుంచి ఎలక్ట్రికల్ నడపాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ బస్సులను జేబీఎం సంస్థ నిర్వహిస్తుంది. విద్యుత్ సామర్థం పై బస్సులు నడుపుతారు. ఈ క్రమంలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జేబీఎం సంస్థ విద్యుత్కు సంబంధించి పనులు చేపట్టనుంది. ఒక్కసారి బస్సు ఫుల్ ఛార్జింగ్ చేస్తే 280 నుండి 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తుంది. ఇందుకు అనుగుణంగా బస్సులను నడిపేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట హైటెక్ బస్టాండ్ లో నాలుగు చార్జింగ్ పాయింట్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రయాణాలు చేసే ఎలక్ట్రిక్ బస్సులకు అక్కడ చార్జింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. సూర్యాపేటకు కేటాయించే 24 ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేకంగా సబ్ స్టేషన్ చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి.

కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్గొండ, దేవరకొండ, యాదగిరిగుట్ట, నార్కెట్ పల్లి బస్సు డిపోలో ఉన్నాయి. ఆయా బస్సు డిపోలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించి 640 డిజిల్ బస్సులు నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరో 136 ఎలక్ట్రిక్ బస్సు లు రానున్నాయి. ఇందుకు ప్రత్యేకంగా33/11 కె.వి విచిత్ర సబ్ స్టేషన్ తో పాటు చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పనులు త్వరలో ప్రారంభం కాను న్నాయి. పనులు పూర్తి కాగానే ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లు ఎక్కడ ఉన్నాయి.

సాంకేతిక లోపాలు లేకుండా ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణించేలా జాగ్రత్తలు తీసుకుంటారు. మహాలక్ష్మి పథకము ప్రవేశపెట్టిన తర్వాత ప్రయాణికుల సంఖ్య పెరిగింది. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను కూడా పెంచారు. అన్ని డిపోల్లో బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. ఎలక్ట్రికల్ రాగానే ప్రయాణికుల సౌకర్యానికి మరింత అనువుగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్టీసీ అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

## ఉపాధి లేదు ... భరోసా రాదు..

**(మొదటి పేజీ తరువాయి..)**

భుజలాపురం, కొండగడప గ్రామాలు, దశాబ్దాల తరబడి నుంచి గ్రామపంచాయతీలుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తూ వస్తూండేవి. మున్సిపాలిటీల ఏర్పాటుతో అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ భారీగా నష్టం వాటిల్లిందని మున్సిపాలిటీల ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటీ ఏర్పడ్డ మరుక్షణమే ఉపాధి హామీ పథకానికి చెక్ పెడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అనేక మందికి ఉపాధి హామీ పథకంలో పనులు చేయకుండా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా ... 2011 జనాభా లెక్కల ప్రకారం, మోత్కూరు మేజర్ గ్రామపంచాయతీల్లో 12,616 జనాభా ఉండగా, దాని పరిధిలో 19,090 జాబ్కార్డుల ద్వారా సుమారుగా 4157 మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో ప్రత్యక్షంగా ఉపాధి పొందుతూ జీవన పోరాటాన్ని సాగిస్తుండేవారు. అలాగే మున్సిపాలిటీల్లో విలీనమైన కొండగడపలో 2024 జనాభా ఉండగా ... 504 జాబ్కార్డులు ఉండగా, 1090 మంది కూలీలకు భుజలాపురం గ్రామంలో 1284 జనాభా ఉండగా, 266 జాబ్కార్డుల ద్వారా 689 మంది కూలీలకు చేతినిండా అందుబాటులోనే ఉపాధి లభిస్తుండేది. 218 ఆగష్టు 02 తరువాత మోత్కూరు మున్సిపాలిటీగా ఆవిర్భావం తరువాత ఉపాధి హామీ పథకాన్ని పూర్తి ఎత్తివేయడంతో పాటు ఉపాధి హామీ పథకం పర్యవేక్షణలో ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు దూరమయ్యారు. చివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీమ్ల అమలులో భాగంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సైతం దూరమవుతుంది. దీనికి అంతటికి ప్రధాన కారణం ఉపాధి హామీ పథకంలో 2023 - 2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసి సెంటు భూమి లేని వ్యవసాయ రైతు కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12వేల చొప్పున అందించే భరోసా నిధులు సైతం అందకుండా పోతుండడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో గ్రామీణ ప్రాంతాల్లోని రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబాలు బొల్లు మంటున్నాయి. ఇప్పటికైనా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద ఆపన్నహస్తం అందించకపోతే నేటి నుంచి నిర్వహించే గ్రామసభల్లో తమ నిరసన వైఖరిని వెలుబుచ్చేందుకు సమాయత్తం అవుతున్నారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి, అర్హుల జాబితాలో పేర్లు లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమె మాట్లాడుతూ...... గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు ,పరిసరాలను శుభ్రత, ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని, అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో ఈ అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు . అన్నీ పథకాలకు సంబంధించి టాకింగ్ పాయింట్స్ ను అలాగే,ఆయా పథకాల కింద అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించి గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు. గ్రామసభల లో తీర్మానం నమోదు చేయడం, అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత , డేటా ఎంట్రీ ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని ,ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు.రైతు భరోసా పథకంలో భాగంగా గ్రామ సభలలో వ్యవసాయ యోగ్యం కానీ, అర్హతలేని జాబితాను చదివి వినిపించాలని చెప్పారు. అలాంటి వాటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేసుకొని గ్రామసభ తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో లాగిన్ ద్వారా జిల్లా స్థాయికి, తద్వారా రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఇదివరకే ఉన్న రేషన్ కార్డులలో కొత్తగా పేర్లను జోడించేందుకు తహసిల్దారు లాగిన్ ద్వారా డిఎస్ఓ, జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో పేర్ల జోడింపుకు సుమారు 77000 దరఖాస్తులు లాగిన్ లో ఉన్నాయని, వీటన్నింటిని గ్రామసభలలో చదివి వినిపించి ఒకవేళ ఎవరైనా లేనట్లయితే గ్రామసభ ఆమోదంతో అలాంటి పేర్లు తీసివేయాలని చెప్పారు. అలాగే రేషన్ కార్డుల కోసం ఎవరైనా దరఖాస్తు ఇస్తే తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించాలని, ఇందులో ఇల్లు నిర్మించుకునేందుకు జాగా ఉండి అర్హత ఉన్న వారి జాబితా,జాగా లేక ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు అర్హత ఉన్న వారి జాబితాలను వేరువేరుగా చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు ఇస్తే స్వీకరించాలని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్రస్థాయి నుండి వచ్చిన అర్హుల జాబితాను చదివి వినిపించాలని, ఒకవేళ ఈ పథకం కింద అర్హుల జాబితాలో పేర్లు ఉండి ఎవరికైనా భూమి ఉన్నట్లు తెలిసి అభ్యంతరాలు వస్తే ఆభ్యంతరాలను స్వీకరించి పది రోజుల్లో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచొద్దని, జిల్లా స్థాయి ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించాలని, ఒకవేళ రాష్ట్ర స్థాయికి పంపించేవి రాష్ట్ర స్థాయికి పంపించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా అన్ని బృందాలకు వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ,గ్రామ సభలలో కొత్త దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, గ్రామ సభల సందర్భంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి గ్రామ సభల నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక కలెక్టర్ నటరాజ్ , డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 105 మంది దరఖాస్తుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి

**(మొదటి పేజీ తరువాయి..)**

దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాలకవర్గం చైర్మన్, డైరెక్టర్లు వారికి లభించిన పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా పనిచేయాలని, దేవునికి సేవ చేస్తూనే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, పాలకవర్గం దేవునికి భక్తులకు అనుసంధానంగా ఉండాలని, దేవాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దేవాలయానికి నల్గొండ నుండే కాకుండా, హైదరాబాద్ నుండి కూడా భక్తులు వచ్చే విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా 15 రోజుల్లో చుట్టుపక్కల అంతర్గత రహదారులు మంజూరు చేయడమే కాకుండా పూర్తి చేస్తామని తెలిపారు. దేవాలయ ఫంక్షన్ హాల్ కళ్యాణ మండపం ఎత్తు పెంచేలా కృషి చేస్తామని, దేవాలయ సౌకర్యాల కోసం 4 కోట్ల బడ్జెట్ అవుతుందని , ఇందుకు ప్రభుత్వంతో పాటు, పాలకవర్గ సభ్యులు సైతం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. కనగల్ మండలం లో రహదారుల అభివృద్ధికి గాను రోడ్లు, భవనాల శాఖ ద్వారా సుమారు 100 కోట్ల రూపాయలను ఇది వరకే మంజూరు చేసామని,దోరేపల్లి నుండి పగిడిమర్రి, గుర్రంపల్లి వరకు 50 కోట్లు, పగిడిమర్రి నుండి సోమన్నవాగు ,సాగర్ రోడ్డు వరకు 40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందరికీ అందజేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ... అర్వపల్లి దానం చెర్ల రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ కోసం భూములు పోతున్నాయని అపోహలను సృష్టిస్తున్నారని ,ఇది ఎంత మాత్రం నిజం కాదని తెలిపారు. కనగల్ జంక్షన్ అభివృద్ధి చేసినట్లుగానే అర్వ పల్లి జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు జంక్షన్ అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టేందుకు సర్వే నిర్వహిస్తున్నామని, అక్కడ ఎలాంటి ఫ్లై ఓవర్ నిర్మాణం జరగడంలేదని, ఇందుకోసం ప్రజలకు సంబంధించి ఒక్క ఇంచు భూమిని కూడా తీసుకోవటం లేదని మంత్రి స్పష్టం చేశారు. జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణకు మాత్రమే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రివివరించారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా త్వరలోనే 900 కోట్ల రూపాయలతో ఏఎంఆర్పి ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాలువల లైనింగ్ పనులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల నుండి నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని ,ఇప్పుడు తమ ప్రభుత్వం కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు ఇవ్వనున్నదని, ఈ నెల 27 నుండి రేషన్ కార్డులతో పాటు ,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నామని, పాత రేషన్ కార్డులు అలాగే కొనసాగుతాయని, కొత్త కార్డులు 40 లక్షలు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. కాగా దర్వేసి పురం శ్రీమతి రేణుక ఎల్లమ్మ నూతన పాలక మండలి చైర్మన్గా వెంకట్రెడ్డి, డైరెక్టర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై అశోక్రెడ్డి, ఆర్అండ్బి అధికారులు, తహసిల్దార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై నేటి నుంచి గ్రామ సభల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలని,గ్రామ సభలకు అధికారులందరు విస్తృత ఏర్పాట్లు చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో నేటి నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామ సభ లలో అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అన్నారు.గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

## నేటి నుంచి హాలియా మున్సిపాలిటీలో వార్డు సభలు

హాలియా, ప్రభాతవార్త, జనవరి 20:



హాలియా మున్సిపాలిటీలో మంగళ వారం నుండి వార్డు సభలను నిర్వహిస్తు న్నట్లు హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డి సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. హాలియా మున్సి పాలిటీలో 21వ తేదీ మంగళవారం 1వ వార్డు ఇబ్రహీంపేట ప్రైమరీ స్కూల్లో, 5వ వార్డు అంగన్వాడి స్కూల్లో, 9 వ వార్డు ప్రైమరీ స్కూల్లో , 22వ తేదీ బుధవారం 2వ వార్డు ఆలీ నగర్ ప్రైమరీ స్కూల్లో, 6వ వార్డు అంగన్ వాడి సెంటర్ బొడ్రాయి వద్ద, 10వ వార్డు ప్రైమరీ స్కూల్ బొడ్రాయి దగ్గర, 23వ తేదీన గురువారం 3వ వార్డు ప్రైమరీ స్కూల్ ఎస్సీ కాలనీ, 7వ వార్డు ప్రైమరీ స్కూల్ అనుముల, 11వ వార్డు హాలియా పబ్లిక్ స్కూల్లో, 24వ తేదీన శుక్రవారం 4వ వార్డ్ గణేష్ మండపం, 8వ వార్డు ప్రైమరీ స్కూల్, 12 వ వార్డు న్యూ కిడ్స్ స్కూల్లో వార్డు సభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత వార్డు ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేసి వార్డు సభలను విజయవంతం చేయాలని కోరారు.


## నేటి నుంచి గ్రామ సభలు

హాలియా, ప్రభాతవార్త, జనవరి 20:

అనుముల మండలంలో ఈ నెల 21వ తేదీ మంగళవారం నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అనుముల మండలం ఎంపీడీవో సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ మంగళవారం అన్నారం, ముక్క మాల, తిమ్మాపురం, కొత్తపల్లి, పంగవానికుంట, పంగవాని కుంట తండా, వీర్లగడ్డ తండాలో, 22వ తేదీ బుధవారం పులిమామిడి, రామడుగు, శ్రీనాథపురం, పాలెం, చింతగూడెం, మారేపల్లి, యాచారం లో, 23వ తేదీ గురువారం చల్మా రెడ్డి గూడెం, కొట్టాల, నాయుడుపాలెం, కొరివేనీ గూడెం, హాజారిగూడెం, మదారిగూడెం, పేరూరు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో గ్రామాల్లోని ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.

## లెఫ్ట్ కెనాల్ ఉద్యోగుల సమస్యలపై మాజీ మంత్రి జానారెడ్డికి వినతిపత్రం

హాలియా, ప్రభాతవార్త, జనవరి 20:



ఐ.యన్. టీ.సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ సిబ్బందికి గత 5 సంవత్సరాల నుండి టీ ఏలు, యూనిఫాం రావడం లేదని వినతి పత్రంలో తెలిపారు. ఈ విషయంపై మాజీ మంత్రి జానారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ బ్రాంచ్ ఐ.యన్. టీ.సి అధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోపిషెట్టి ఆంజనేయులు, నాగార్జునసాగర్ నియోజకర్గ ఐ.యన్. టీ.సి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీనీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ప్రభాతవార్త, జనవరి 20:

మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య యాదవ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్, రామావత్ శ్రీకర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, కూరాకుల రవి యాదవ్, జాటావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి జాతర మహౌత్సవం

పెద్దవూర,జనవరి 20 ప్రభాతవార్త



ఫిబ్రవరి 11వ తేదీన బ్రహ్మోత్సవాలు మంగళ వారం నుంచి ప్రారంభం కానున్నాయి. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తోంది. తెల్లవారుజామున అ మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. పూజాలకు సన్నాహాలు చేస్తున్నారు. ముత్యాలమ్మ జాతర ప్రజలందరూ పాడి పంటలతో,అష్ట ఐశ్వరాలతో,సుఃఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఆ ముత్యాలమ్మ తల్ల ఆశీస్సులు ఎల్లప్పుడు మనందరి మిద ఉండాలని,. కావున భక్తులు అమ్మవారి జాతరలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.

## నేటి నుండి పథకాలపై గ్రామ సభలు నిర్వహించాలి

నిడమనూరు ప్రభాతవార్త జనవరి20



నిడమనూరు మండలంలో ని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాలుగు పథకాలపై మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి సమావేశము ఏర్పాటు చేయడమైనది. 1. రైతు భరోసా2. నూతన రేషన్ కార్డు లు3. ఇందిరమ్మ ఇండ్లు 4 ఇందిరమ్మ భరోసా పై గ్రామసభలు నేటి నుండి నాలుగు రోజులపాటు మండలంలో 8 మంది అధికారులు 8 టీంలు ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహిస్తారని ప్రత్యేక అధికారి తెలిపారు. గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పథకాల అమలుపై ప్రజలకు మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తారని అన్నారు. మండలంలో పథకాల అమలుపై తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీ ఓ, ఏవో, వీఆర్ఏఈ, ఆర్డబ్ల్యూసీ ఎమ్మెస్ ఓ ఏ. పీఎం ఈ ఎనిమిది మంది అధికారులు పథకాల అమలులో కీలకపాత్ర నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం వెంకటేశం, తహసిల్దార్ కృష్ణయ్య, ఏవో మునికృష్ణయ్య, సూపర్డెంట్ భువనగిరి రమేష్, విద్యాధికారి వెంకన్న, లింగయ్య, మధు, గ్రామ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు, రెవెన్యూ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నేటి నుండే ప్రజాపాలన గ్రామసభలు

అనంతగిరి జనవరి 19 ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలు నేటి ప్రారంభం అవుతున్నట్లు ఎంపీడీవో షేక్ సుష్మ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు టీముల వారీగా అధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తారని అర్హులైన లబ్ధిదారులు గ్రామసభలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందుకోవాలని కోరారు.

## నేటి నుండి వార్డు, గ్రామసభల నిర్వహణ

కోదాడ, జనవరి 20, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు తెల్ల రేషన్ కార్డులకు సంబంధించి మంగళవారం నుండి మున్సిపల్ పరిధిలో వార్డు సభలు మండల స్థాయిలో గ్రామ సభలు నిర్వహించబడునున్నాయి ఈ సభలలో ఇందిరమ్మ ఇండ్లు తెల్ల రేషన్ కార్డుదారుల జాబితాను సంబంధిత అధికారులు చదివి వినిపిస్తారు ఆ జాబితాలలో పేర్లు లేని అర్హులైన వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసి సంబంధిత గ్రామసభలలో అధికారులకు దాఖలు చేయాలని అధికారులు సూచించారు. మున్సిపల్ పరిధిలో మంగళవారం 1,2,4,7,8,9, 13, 14 ,30 వార్డులలో, బుధవారం 5, 6, 10,11,12,15,16,18 వార్డుల్లో, గురువారం 19వ వార్డు నుండి 27వ వార్డు వరకు వార్డులలో, శుక్రవారం 3, 17 ,28, 29 ,31, 32, 33 ,34 ,35 వార్డులలో సభలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో మంగళవారం గుడిబండ, కాపుగల్లు, అడ్లూరు ఆల్వాల్ పురం గ్రామాలలో, బుధవారం దొరకుంట, మంగళ్ తండా, గణపవరం, ఎర్రవరం గ్రామాలలో, గురువారం కూచిపూడి, కూచిపూడి తండా, తొగర్రాయి, చిమిరియాల గ్రామాలలో, శుక్రవారం నల్లబండగూడెం, రెడ్ల కుంట, రామలక్ష్మీపురం, బీక్యా తండా గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

## సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు నరేష్

అనంతగిరి జనవరి 20 ప్రభాత వార్త:



సూర్యాపేట జిల్లా సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ అధ్యక్షునిగా మండల పరిధిలోని యసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండకు చెందిన గుగులోతు నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు గుగులోతు నరేష్ మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా తనకు బాధ్యతను అప్పగించిన సమాచారకు చట్టం యాక్టివిటీ సొసైటీ వ్యవస్థాపకులు అధ్యక్షులు అయిన పటోళ్ల ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సంస్థల నందు సమాచార హక్కు చట్టం అవకశతను తెలియజేసి మున్ముందు భవిష్యత్తులో నిజాయితీగా నిబద్ధతతో సొసైటీ ని నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు హామీ ఇచ్చారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో సొసైటీ నియామకాలు జరుగుతున్నాయని ఆసక్తి ఉన్నవారు సంప్రదించాలని కోరారు.

## పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త

మండలం లోని అన్ని గ్రామాలలో బడిబైటి పిల్లల సర్వేను సిఆర్పిలు సోమవారం చేపట్టారు .ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి బడికి పోయే వయసు కలిగిన విద్యార్థులు సక్రమంగా వెళుతున్నారా లేదా గమనించి ఆరు నుంచి 14, 15 నుంచి 19 సంవత్సరాలు వయసు విద్యార్థులను ఇంటి వద్ద ఉండకుండా పాఠశాలకు వెళ్లాలని సూచించి వారిని వెళ్లే విధంగా సీఆర్పీలు ప్రోత్సహిస్తున్నారు .ఈ సర్వే ఈనెల 10వ తారీఖు నుండి 20వ తారీకు వరకు జరుగుతుంది అని అన్నారు. చాకిరాల గ్రామంలో తెల్లాబల్లి కాంప్లెక్స్ పరిధిలో సి ఆర్ పి నందిగామ రామారావ్ నిర్వహించి బడి మధ్యలో మానేసిన విద్యార్థులను ప్రోత్సహించి పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు అందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ సోమవారం తెలిపారు, గ్రామసభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,రెవెన్యూ అగ్రికల్చర్ లకు సంబంధించిన అంశాలపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులంతా హాజరై గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు. విమర్శలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ఉండాలన్నారు.

# సర్వేల పేరుతో పథకాల కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు



**మునగాల జనవరి 20 ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆరో పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12000, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ఈనెల 21 నుండి24 వరకు గ్రామాలలోసర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను నడిగూడెం మండలం చెందిన పలువురు నాయకులు పెద్దలు యువకులు కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడిగా నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తల కోసం కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు రైతుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు మరింత సేవ చేసి పార్టీకి గ్రామానికి మండలానికి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు అందరికీ అందుబాటులో ఉండి పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడ్డ నిరుపేద కార్యకర్త ను గుర్తించి చైర్మన్ పదవిని ఇచ్చిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చైర్మన్ తిరుపతమ్మ సుదీర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పదవి ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి ధన్యవాదాలు తెలిపారు అందరి సహ కారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ పగడాల ప్రభాకర్ పద్మ ఎక్స్ వైస్ ఎంపీపీ బడేటి వెంకన్న సీనియర్ నాయకులు దేవ బత్తిని రమేష్ కాసాని పాలడుగు ప్రసాద్ అర్జున్ రావు ఉపేదర్ పుల్లయ్య కాసాని విమల వెంకన్న చలపతి రాంరెడ్డి వేంకటేశ్వర్లు వెంకన్న బాణాల నాగరాజు శివలింగం శివకృష్ణ రాము భారీ వెంకన్న అబ్బిరెడ్డి శ్రీను మురళి తిరుమలి తదితరులు ఉన్నారు.

# మాస్టిన్ కుల హక్కుల కోసం పోరాటం



*కోదాడ, జనవరి 20, ప్రభాతవార్త:*

మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని, వెనుకబడిన మాస్టిన్ కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ పరిధిలోని సాలార్జంగ్ పేటలో కోదాడ మండల మాస్టిన్ కుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కుల హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, కనీసం కుల ధ్రువీకరణ పత్రం కూడా మండల కేంద్రంలోని తాసిల్దార్ ద్వారా కాకుండా ఆర్డిఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదన్నారు. గత కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని,ఆ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చాటి చెప్తామన్నారు. మండల కమిటీలో స్థానం లేనివారు రాష్ట్ర కమిటీ లో తప్పనిసరిగా స్థానం కల్పిస్తామని, ప్రతి కుల బంధువులు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ అధ్యక్షులు నాగేల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రారాము, కార్యదర్శి సులోమన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు.


## సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*మునగాల జనవరి 20 ప్రభాతవార్త*

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల పరిధిలోని వెంకటరాంపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు కీత రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ 5 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు అభివృద్ధి పనుల నిధులు కేటాయించడంలో తమ వంతుగా సహకారాన్ని అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడినటువంటి మంత్రి ఎమ్మెల్యే లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్ కాంగ్రెస్ పార్టీ మునగాల మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి మైలర్ శెట్టి సైదయ్య కోడి. నరసయ్య నాగేశ్వరరావు మైనర్ శెట్టి నరేష్ దొంగరి వీరభద్రం ఎం సతీష్ రాంబాబు సుధాకర్ పిచ్చయ్య రామనర్సు ప్రసాద్ కృష్ణయ్య సంధ్యల కోటయ్య దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## కోదాడ వార్త



## పగడ్బందీగా గ్రామసభలు నిర్వహించాలి

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త*



ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను తగిన ఏర్పాట్లను చేసి పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ ఆర్డివో సూర్య నారాయణ అన్నారు. గ్రామసభల నిర్వహణపై మండల స్పెషల్ ఆఫీసర్, డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలసి మండల అధికారులతో నడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జాబితాలను ప్రకటించి గ్రామసభల ఆమోదం అభ్యంతరాలు వస్తే స్వీక రించాలన్నారు. సమీక్షలలో తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏవో దేవప్రసాద్, ఎంపీఓ విజయలక్ష్మి,జిపి స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


## రోడ్డు నిర్మాణానికి కలగని మోక్షం

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త.*

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్ నుండి కిలోమీటర్ దూరం రహదారి అధ్వానంగా తయారైంది. కొంతకాలంగా బీటీ రోడ్డు నిర్మించక పోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి పాదా చారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుంతలు పడి కంకర తేలి రోడ్డు అద్వానంగా ఉండడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. పలు పార్టీల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు బీటీ రోడ్డు నిర్మించాలని ఆందోళనలు కూడా చేశారు. ఏడు ఎనిమిది సంవత్సరాలుగా రోడ్డు అద్వానంగా ఉండడంతో అవస్థలు తప్పడం లేదు. సిరిపురం, వల్లపురం, కోదాడ, నడిగూడెం, రామచంద్రపురం, నాయకన్ గూడెం, ఖమ్మం తదితర ప్రాంతాలకు ఎన్నో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో రోజురోజుకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫిజియోథెరపీ పై అవగాహన సదస్సు

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త*



నడిగూడెం మండల కేంద్రంలో గల విద్యా వనరుల కేంద్రం నందు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిజాం పిజియోథెరపీ ఇనిస్ట్యూట్ ఆఫ్ హైదరాబాద్ డాక్టర్లచే పిజియోథెరపీపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫిజియోథెరపీ చేయించు కోవడంతో కలిగే ప్రయోజనాలను ప్రాథమిక దశలోనే ఫిజియోథెరపీ చేపిస్తే అంగవైకల్యం విషయంలో ఇబ్బందులు తలెత్త వని అన్నారు.సదస్సులో ఎంఈఓ ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయులు, ఫిజియోథెరపీ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో జరుగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

*బీబీనగర్ జనవరి 20, ప్రభాతవార్త:*

ఈనెల 25 నుండి 28 వరకు పారిశ్రామిక కేంద్రమైన సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తయినా ఒకటి, రెండు గ్యారెంటీలను మాత్రమే ఇప్పటివరకు అమలు చేసిందన్నారు. నేటికీ రెండు లక్షల రైతు రుణమాఫీ చేయలేదన్నారు. ఇటీవలనే ఒక రైతు బ్యాంకులోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని గుర్తుచేస్తూ, రైతులు ఎంత మదన పడుతున్నారో ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు సంబంధించి గ్రామ సభల్లో నిర్ధారించి అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకున్నదని తెలిపారు. కానీ ఎన్నికల ముందు చెప్పినట్టుగా




రైతు భరోసా సంవత్సరానికి 15,000 కాకుండా 12,000 రూపాయ.లు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. . జరగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఒల్లాస్ సతీష్, కందాడి దేవేందర్ రెడ్డి, ఒల్లాస్ శ్రవణ్, ఆకుల రమేష్, చవగోని రాజు, పొన్నాల నవీన్, కూకుట్ల బాలరాజు, పొన్నాల మల్లేష్, అందె శ్రీను, బింగి ఐలయ్య, నోముల ఎల్లారెడ్డి, గండు బసవయ్య, మానుబాటి బాలకృష్ణ, మేడబోయిన మల్లేశం, బాత్క అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అధికారుల రివ్యూ

*రామన్నపేట, జనవరి 20 ప్రభాతవార్త*

నేటి నుండి మండలంలో జరగబోవు గ్రామ సభలకు సంబంధించిన ప్రభుత్వ పథకాల విషయాల్లో జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం రివ్యూ సమావేశం నిర్వహించారు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పనులకు సంబంధించిన విషయాలను ప్రజలకు తెలియజేసే విధివిధానాలు స్థానిక అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో బి యాకుబ్ నాయక్ పిఆర్ ఏఈ గాలయ్య వ్యవసాయ శాఖ అధికారి అజీమ్ ఖాన్ గ్రామీణ నీటిపారుదల శాఖ రాఘవ ఎంపీ ఓ ర హూఫ్ అలీ రోహిణి శోభారాణి రాజేశ్వర్ సర్వేయర్ సోనీ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సాగుకు అనుకూలమైన భూములకే రైతు భరోసా

*ఆత్మకూరు(ఎం) జనవరి 20 ప్రభాతవార్త:*

వ్యవసాయ సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఈ నెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్ర భుత్వ పథకాల అర్హుల సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకే పథకాలు దక్కాలని, అందుకోసం అధికారులు పకడ్బందీగా సర్వే చేయాలన్నారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్యం కాని భూములకు



ఇవ్వరాదని లే అవుట్లు,ఇళ్లు నిర్మించుకున్న భూ ము లు,ప్రభుత్వం భూసేకరణ చేసిన భూ మును గుర్తించి పక్కా నివేదిక ఇవా ్వలని ఆదేశించారు. పట్టణ,గ్రామ శివారులోని భూము లను సర్వే నెంబరు ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.ర వికుమార్,యం.పి.డి.ఓ జె.రాములు నాయక్ ,నాయబ్ తహశీల్దార్ సయ్యద్ సఫిఉద్దీన్, ఆర్ ఐ మల్లికార్జున్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఆర్థిక సహాయం

*బీబీనగర్ జనవరి 20, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పిల్లలకు అదనపు క్లాసులు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందున పిల్లలకి సాయంత్రం వేళ స్నాక్స్ అల్పాహారం ఏర్పాటు కోసం మాజీ వార్డు సభ్యులు కడెం ఉమాదేవి పాండురంగ పిల్లలకి సోమవారం పదివేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పిల్లల ఉత్తీర్ణత దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరము పిల్లల అల్పాహారం కోసం పది వేలు ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అదనపు క్లాసులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఆర్థిక సహాయం బీబీనగర్ జనవరి 20, ప్రభాతవార్త: మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పిల్లలకు అదనపు క్లాసులు ప్రతి సంవత్సరం



నిర్వహిస్తున్నందున పిల్లలకి సాయంత్రం వేళ స్నాక్స్ అల్పాహారం ఏర్పాటు కోసం మాజీ వార్డు సభ్యులు కడెం ఉమాదేవి పాండురంగ పిల్లలకి సోమవారం పదివేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పిల్లల ఉత్తీర్ణత దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరము పిల్లల అల్పాహారం కోసం పది వేలు ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అదనపు క్లాసులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.


# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*ఆత్మకూరు(ఎం) జనవరి 20 ప్రభాతవార్త:*

మండలంలోని పుల్లాయి గూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సంక్రాంతి సందర్భంగా సోమవారం ముగిశాయి.ఇందులో 70 మ్యాచులు నిర్వహించగా ఫైనల్ మ్యాచ్ లో మొదటి బహుమతిగా ఫ్రెండ్స్ యూత్ పుల్లయిగూడెం రూ 20016 రూపాయల షీల్డ్ ,రెండోవ బహుమతి రహీంఖాన్ పెట్ యూత్ రూ.10016 రూపాయల షీల్డ్ ,మూడవ బహుమతిగా మోత్కూరు (వేంకటేశ్వర కాలని) రూ.6016 రూపాయల షీల్డ్, నాల్గవ బహుమతిగా రాయిపల్లి యూత్ రూ.3016 రూపాయల షీల్డ్ లను గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎసిపి బొట్టు క్రిష్ణయ్య, ఆత్మకూరు(ఎం) ఎస్.ఐ కృష్ణయ్య, గ్రామ పెద్దలు బత్తిని యాదగిరి, కృపాకర్ రెడ్డి,రాములు,శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజర్స్ వేణు,మహేష్, పద్మారెడ్డి,శ్రీకాంత్,మహేష్ యువతి,యువకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



## హితాచి ఏటీఎం సేవలను సద్వినియోగం చేసుకోండి

*వలిగొండ జనవరి 20 ప్రభాతవార్త :*



వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన హితచి ఏటీఎం ను మండల ప్రజలు సద్వినియోగం చేసుక ోవాలని ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు. సోమవారం ఏటీఎం ప్రార ంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రజలకు అందుబాటులో ఏటీఎం నెలకొల్పడం ప్రజల అవసరాలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు గోధుమల రాజశేఖర్, జక్కొని కిరణ్, స్థానికులు ఆటిపాముల ప్రభాకర్, కొండూరు భాస్కర్, సాయి యాదగిరి, పబ్బు స్వామి, కుంభం వెంకట పాపిరెడ్డి, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*జనవరి 20 ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాలలో గల పాడి రైతులు తమ పశువులకోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెమలి కాల్వ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 69 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగినది. పాడి రైతులు ఎప్పటికప్పుడు పశువులపై జాగ్రత్త వహించాలని, సకాలంలో టీకాలు వేయించాలని, చూడలకు నట్టల నివారణ మందులు వేయించాలని, ప్రకృతి గర్భధారణ వలన మేలుజాతి సంతతి ఉద్భవిస్తుందని, విటమిన్ ఇంజక్షన్ ఇవ్వడం వలన పాల దిగుబడి పెరుగుతుందని, రైతులు ఎప్పటికప్పుడు స్థానిక పశు వైద్యులు సంప్రదించాలని సూచించారు. డాక్టర్ సంధ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్, జె వివో లు రేఖ, మల్లేశం, గోపాల మిత్రులు మల్లేశం, ఉపేందర్, శ్రీశైలం పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసు

*రామన్నపేట, జనవరి 20 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని చిట్యాల రామన్నపేట నడుమ ఉన్న రైల్వే ట్రాక్ వద్ద ఇస్కిళ్ల గ్రామానికి చెందిన రాపర్తి మహేష్ సోమవారం ఆత్మహత్యకు పాల్పడుతున్న విషయాన్ని గమనించిన చుట్టుపక్కల వారు 100 కాల్ కు ఫోన్ చేశారు. స్పందించిన పోలీస్ స్టాఫ్ హెడ్ కానిస్టేబుల్ రాంబాబు డ్రైవర్ గట్టు శేఖర్లు సంఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లి మహేష్ ను పట్టుకున్నారు. అనంతరం ఇస్కిళ్లా గ్రామానికి అతని తీసుకెళ్లి తల్లిదండ్రులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ చేశారు ఈ విషయం పట్ల గ్రామస్తులు పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలిపారు

## శ్రీ మహాలింగేశ్వర నూతన కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం) జనవరి 20 ప్రభాతవార్త:*



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ మహ లింగేశ్వర దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బూ రుగు వెంకటేషం,ఉపాధ్యక్షులుగా బ ాడిద నరేందర్,దుంప. వరుశం ా వ లు(పెద్ద), దుంప.పరు యముడాల ఆంజ నేయులు,గౌరవ సలహాదారులుగా కొత్త మోహన్ రెడ్డి, పాసికంటి లక్ష్మీనరసయ్య,కొత్త అనంత రెడ్డి,మెంబర్స్ గా బిల్లా బంగారు రెడ్డి, గంగాధరి నర్సయ్య,మెరుగు నరసయ్య, జోగు మత్స్యగిరి,గుండా సమ్మయ్య, కలువల నర్సయ్య లను గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సుధాగాని భాస్కర్,బ ూరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

..ఎమ్మెల్యే బాలు నాయక్





**చింతపల్లి,జనవరి20,ప్రభాతవార్త:** దేవరకొండ నియోజవకర్గ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు నేనాతవ్ బాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండల పరిధిలోని మాల్ గోడకొండ్ల విటి నగర్ గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజవకర్గ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలని సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సిసి రోడ్డు ,బిటి రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతికాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాలను అభివద్ధి చేసేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిదంగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా కృషి చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని ,అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.అనంతరం మదనపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన పాలకవర్గ చైర్మన్,కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మినరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజి ఎంపిపిలు భవాని పవన్ కుమార్,రవి నాయక్, మండలపార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జెడ్పీటిసిలు హరి నాయక్,జంగడి నరసింహ,మాన మంజుల భాస్కర్,వైస్ ఎంపిపి యాదిగౌడ్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్యగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య,మండల నాయకులు దోతిరెడ్డి నర్సిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్,మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,మాజి ఎంపిటసి వెంకట్ నర్సింహారెడ్డి,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు,వివిద అనుబంద సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడండి

...నారి ఐలయ్య




**చింతపల్లి, జనవరి20, ప్రభాతవార్త:** సంగారెడ్డిలో జరిగి సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నారి ఐలయ్య తెలిపారు.చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ సిపిఎం నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25నుంచి 28వరకు 4రోజుల పాటు జరుగనున్నట్లు తెలిపారు.ఈ మహా సభలలొ గత మూడు సంవత్స రాలలో ప్రజా సమస్యలను సిపిఎం చేసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామననఆనరు. ప్రజల మద్య విద్వేషాలను మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ బహిరంగసభకు రాష్ట్ర నలుమూలలనుండి హాజరవుతుతారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలేదని ఏడవ గ్యారెంటీ హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజా స్వామ్యం అమలులో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ ,బివి రాఘవులు విజయ రాఘవన్తోపాటు పార్టీ రాష్ట్ర కార్యదిర్శ తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు,మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య, అమృతాచారి,ఎండి సర్దార్,పెద్దయ్య,ఎల్లంకి సైదులు, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఉపాద్యాయుల నిరసన

చింతపల్లి,జనవరి20,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గడియగౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిఎస్యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ గెజిటెడ్ ప్రధానోపాద్యాయులు కంబాలపల్లి రాములుపై అమానుషంగా దాడి జరిపిన దుండగకులను కఠినంగా శిక్షించాలని మద్యాహ్నా భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో టిఎస్యుటిఎఫ్ చింతపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం,సీనియర్ నాయకులు కృష్ణయ్య,పాఠశాల ఉపాద్యాయులు వెంకటేశ్వర్లు,వాణి కుమారి, భాగ్యలక్ష్మి, శ్రీలత, పద్మ, హేమ, సువర్ణ, సుమలత,అన్నపూర్ణ,శ్రీనివాస్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాప్రదర్శన విజయవంతం చేయాలి

నాంపల్లి,జనవరి20,ప్రభాతవార్త:



వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,మునుగోడు ఎమార్పిఎస్ ఇంచార్జ్ స్వామి మాదిగ అన్నారు. సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి డప్పుల ప్రదర్శనతో మాదిగ వాడల్లో గడపగడప ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు బుష్పాక నరేష్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న మంద కృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.హైద్రాబాద్ వచ్చే ప్రతి మాదిగ బిడ్డ డప్పుతో రవాల్సి ందని,ఈ డప్పు శబ్ధంతోనే వర్గీకరణ వ్యతిరేకుల గుండె ఆగిపోయేలా వెయ్యి గొంతులు లక్ష డప్పులతో సమాధనమివ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొండ్రపల్లి నరేష్ మాదిగ, యాదయ్య మాదిగ, బుసిపాక శివమాదిగ, లక్ష్మయ్య మాదిగ, బుషిపాక ఏడుకొండలు మాదిగ, బకరం శ్రీను మాదిగ,సునీల్మాదిగ,జీడిమెట్ల రవీందర్మాదిగ, గాదెపాక యాదగిరి మాదిగ,నాగరాజుమాదిగ,తదితరులు పాల్గొన్నారు.




## చండూరు మండలంలో గ్రామసభలు

చండూరు,జనవరి20,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని వివిద గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో రామిరెడ్డి తెలిపారు.అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలకు హాజరై అర్హులైనవారు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. 21వ తేదీ మంగళ వారం నుండి శుక్రవారం వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు.ఈ సభలకు ఎంపిడివో,ఎంపివో,ఎమ్మార్వో ,సీనియర్ అసిస్టెంట్ ,పంచాయతీ సెక్రటీరీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వ ్యవసాయ శాఖ ఏవోలు, ఏఈవోలు,ఏపిఎంలు,ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు కావాలన్నారు.

## వార్డు సభలు

చండూరు,జనవరి20,ప్రభాతవార్త:

చండూరు పట్టణ 1,2,3వార్డుల ప్రజలు మున్సిపాలిటి పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులకు సంబందించి మంగళవారం ఉదయం 10 గంటలనుండి 1వ వార్డులో ఉప్పరి సంఘం భవనం,2వ వార్డులో పోస్టాఫీస్ వద్ద, 3వ వార్డు లక్కినేని గూడెం ప్రైమరీ స్కూల్ వార్డు సభలు నిర్వహించనున్నట్లు కమీషనర్ మున్వర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

## నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

చండూరు/గట్టుప్పల,జనవరి20,ప్రభాతవార్త:



గట్టుప్పల మండల కేంద్రంలోని సిపిఎం గట్టుప్పల్ టౌన్శాఖ సీనియర్ పార్టీ సభ్యులు ,గత కార్మిక సంఘం నాయకులు బొడిగ నరసింహ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నల్లగొండ జిల్లా సెక్రటే రియట్ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ సేవలను కొనియాడారు.అదేవిదంగా గట్టుప్పల్ గ్రామంలో కృఫష్ణమూర్తి పంతులు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,పెదగాని నరసింహ,కర్నాటి వెంకటేశం, మూసుకు బుచ్చిరెడ్డి,పి.గోపాల్రెడ్డి,విశ్వనాథచారి,కర్నాటి యాదయ్య, లీడర్ భీమగాని సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు

**పెద్దవూర జనవరి 20 ప్రభాతవార్త** ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించబడతాయని ఎంపీడీవో ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీన కొత్తలూరు, జయరాం తండా, పాల్తి తండా, బసిరెడ్డిపల్లి, బట్టుగూడెం, శిరిసనగండ్ల పర్వేదుల, 22వ తేదీన నాయనవారి కుంట తండా, తుంగతుర్తి పెద్దగూడెం,బట్టు గూడెం, లింగంపల్లి పొట్టేవారి తండా గ్రామాల్లో, 23న తెప్పలమడుగు, చింతపల్లి, పోతునూరు, పిన్నవూర,నీమా నాయక్ తండ, 24న పులిచెర్ల, ఉట్లపల్లి, గెమా నాయక్ తండా, పెద్దవూర, కోమటికుంట తండా, చలకుర్తి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించబడునని ఎంపీడీవో తెలిపారు.


# ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేయడమే మనం అర్పించే ఘనమైన జోహార్లు

నార్కట్ పల్లి జనవరి 20 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై అంకితభావంతో పని చేయడమే సిపిఎం శ్రేణులు కల్లూరు యాదగిరి గారికి అర్పించే ఘనమైన జోహార్లని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశములు అన్నారు. గత కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిన్న హైదరాబాద్ నిమ్స్ లో మరణించిన నారట్‌పల్లి మండల మాజి వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి భౌతిక కాయానికి సోమవారం ఆయన గృహంలో పూలమాలవేసి జోహార్లు అర్పించారు.నివాళులు అర్పించిన తదనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రైతు సంఘం అ ఖిలభారత మీటింగ్లో ఉన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, యాదగిరికి సంతాపం ప్రకటించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు,నార్కట్పల్లి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. కామ్రేడ్ కల్లూరి యాదగిరి ఏ పార్టీలో ఉన్నా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. ఎల్లారెడ్డిగూడెంలో ఆయన ప్రజాప్రతినిధిగా పేద ప్రజలకు భూములు పంచారని గుర్తు చేశారు. ఆయన నిరంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని పేర్కొన్నారు. బ్రాహ్మణ వెళ్ళెంల



ఎత్తిపోతల పథకంలో, యూనివర్సిటీ నిర్మాణం లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇప్పించడానికి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ప్రజా ఉద్యమాలు చేసే క్రమంలో పాలకవర్గాలు కేసులు పెట్టి జైల్లో పెట్టిన మొక్కవోని దీక్షతో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనే సర్పంచుగా రెండుసార్లు ఎంపీటీసీగా వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారని చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేశారని, ఆయన సేవలను కోనియాడారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పని చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకే కాకుండా ఎల్లారెడ్డిగూడెం ప్రజానీకానికి తీరని లోటుని అన్నారు. ఆ కుటుంబానికి ప్రజలంతా అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన జోహార్లని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పని చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలకు అతీతంగా



అంతిమయాత్రలో ఎల్లారెడ్డిగూడెంలో వందలాది మంది పాల్గొన్నారు. అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నల్లగొండ యాదాద్రి జిల్లా కార్యదర్శిలు తుమ్మల వీరారెడ్డి, మహమ్మద్ జాంగిర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారి ఐలయ్య, నాగర్జున, కందాల ప్రమీల, ప్రభావతి, బండా శ్రీశైలం, మాటూరు బాలరాజు, మేక్ అశోక్ రెడ్డి, జిల్లాల పెంటయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, నర్సిరెడ్డి, మహ్మద్ సలీం, ధన్యంపల్లి సత్తయ్య,మహేష్, జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, బొజ్జ చిన్న వెంకులు శంకరయ్య మాజీ ఎంపీపీలు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బత్తుల ఊషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, అయితరాజు యాదయ్య, పుల్లంల ముత్తయ్య, చెరుకు పెద్దలు, చింతపల్లి బయన్న, కుమ్మరి శంకర్, దండు రవి,కోప్పు శ్రావణ్ కుమార్ , జాల యాదమ్మ, కంల్లమహేశ్వర్, రెడ్డిపల్లి శంకర్ రఘు, భగవంతు రెడ్డి, సత్యం, కట్ట రామచంద్రం, అర్థం శ్రీను, శంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కల్లూరియాదన్న మరణం నార్కెట్ పల్లి మండల ప్రజలకు తీరని లోటు

నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి అనారోగ్యంతో అకాల మరణం చెందడం పట్ల పార్టీలకతీతంగా నాయకులు, ఆయనకు అనివాళులు అర్పించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిత్యం తనదైన శైలిలో అందరికీ పెద్దన్నగా వ్యవహరించి మంచికి మాత్రమే అండగా నిలిచిన మహోన్నత నాయకుడని కూలీల నుండి రాష్ట్ర నాయకుల వరకు ఆయనను కొనియాడుతూ తన మరణం తరని లోటని వాపోతూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.తన తో కలిసి రాజకీయంగా పని చేసిన వారంతా ఆయన విధానాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు.గత 35 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో కష్టజీవులకు కార్మికులకు కామ్రేడ్ యాదన్న మరణం మండల ప్రజలకు తీరని లోటు . 1995 సంవత్సరంలో ఎంపీటీసీ గా, మండల వైస్ ఎంపిపిగా,ఆ తరువాత సర్పంచ్ గా 2019 ఎంపీటీసీగా మండల వైస్ ఎంపీపీగా ఆయన



ప్రజల కొరకు సేవలు అందించారు, ఉదయ సముద్రం ప్రాజెక్టులో భూమి కోల్పోయిన రైతుల పక్షాన పోరాటం , భూ పోరాటం చేసిన యాదన్నకు జోహార్లు పలికారు. ఆయనతో పని చేసిన వారితో పోషించిన పెద్దన్న పాత్ర అమోఘ మని, ఆయన లేని లోటు తీర్చలేనిదని దు:ఖతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు. జోహార్ కామ్రేడ్ యాదన్న లాల్ సలాం లాల్ సలాం అంటూ గ్రామస్థులే కాదు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కూడా ఆయనకు నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## నేటి నుండి గ్రామసభలు

చిట్యాల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు గాను చిట్యాల మండలంలోని గ్రామాల్లో ఈనెల 21 (మంగళవారం) నుండి 24 వరకు గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న (మంగళవారం) బొంగోనిచెర్వు, వెంబాయి, ఏపూరు, ఎలికట్టె, గుండ్రాంపల్లి గ్రామాలలో, 22న వనిపాకల, బోయగుబ్బ, తాళ్ళవెల్లెంల, ఆరెగూడెం, వట్టిమర్తి గ్రామాలలో, 23న పిట్టంపల్లి, చిన్నకాపర్తి, ఉరుమడ్ల, పెద్దకాపర్తి, సుంకెనేపల్లి గ్రామాలలో, 24న పేరేపల్లి, నేరడ, వెలిమినేడు గ్రామాలలో అధికారులు గ్రామసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ గ్రామసభలలో ఆయా పథకాల లబ్దిదారుల ఎంపికతో పాటు నూతన దరఖాస్తులను స్వీకరించనున్నారు.

## యాదగిరికి నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త

నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామనికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదయ్య గారు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులుఆర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు.

## నల్గొండ రైతు మహా ధర్నాకు కాంగ్రెస్ సర్కార్ అనుమతి నిరకరణ ఎందుకు

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్

నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త



తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడం, పరిపాలన చేయడం చేతకాక నిరసనలు వ్యక్తం చేస్తామంటే అనుమతి నిరాకరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయడం పార్టీల హక్కు. బిఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని తీసుకున్న ప్రభుత్వం అడ్డుకుంటుంది, బిఆర్ఎస్ అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం?రైతుల పక్షాన పోరాడుతున్నందుకు ఎందుకిన్ని ఆంక్షలు? ప్రజా పాలనలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు లేదా? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.




## వికలాంగులకు బస్ పాస్ మేళ

చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త

వికలాంగులకు బస్సు పాస్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు. 4000 రూపాయలు పెన్షన్ వచ్చే వికలాంగులు సదరం సర్టిఫికెట్ చిన్నది, పెద్దది, రెండు జిరాక్స్ లు, ఆధార్ కార్డు ఒక ఫోటో యాబధ్రిపురం నగదును తీసుకొని మున్సిపల్ ఆఫీసులో జరుగు బస్ పాస్ మేళాకు హాజరుకావాలని మన సూచించారు. అందుబాటులో లేని వ్యక్తులు 94901 28390 నెంబర్ కి సదరం సర్టిఫికెట్ ఆధార్ కార్డు ఫోటో వాట్సప్ చేసినట్లయితే పాసులు అందజేస్తామని వివరించారు.

## నేటి నుండి గ్రామ సభలు

చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాల అమల్లో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం నేటి నుండి గ్రామసభలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 1, 2, 3, 4 వార్డులలో మంగళవారం ఉదయం 11 గంటలకు, 5, 6, 7, 8 వార్డులలో బుధవారం ఉదయం 11 గంటలకు, 9, 10, 11, 12 వార్డులలో గురువారం ఉదయం 11 గంటలకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు.

## 22 భాషల్లో ప్రసారం కానున్న ఇంద్రధనస్సు కవి

చిట్యాల, జనవరి 20, ప్రభాతవార్త

సంవత్సరం డిసెంబర్ 20న ముంబైలో ఆకాశవాణి నిర్వహించిన సర్వభాషా కవి సమ్మేళనంలో పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి వినిపించిన ఇంద్రధనస్సు కవిత ఎంపికైంది. ఈమేరకు ఈ కవిత ప్రసార భారతి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న రాత్రి పది గంటలకు ఆకాశవాణిలో 22 భారతీయ భాష ల్లో ప్రసారం కానుంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు శివారులో జాతీయ రహదారి 65 పై సోమవారం చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా ముసునూరు మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన జువ్వనపూడి విక్రమ్(26) హైదరాబాద్ లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు స్వగ్రామానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ కు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈక్రమంలో మండలంలోని వెలిమినేడు శివారుకు రాగానే అపసవ్య దిశలో వస్తున్న బొలేరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో విక్రమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి సోదరి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజం చేసి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం తమదే





### రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**తిప్పర్తి(నల్లగొండ), ప్రభాతవార్త జనవరి 20** సోమవారం మంత్రి నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్స వాలు ,శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి తిప్పర్తి మండలం పర్జూరులో పిఎసిఎస్ భవనానిన్నీ ప్రారంభించారు. అంతేకాక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం తిప్పర్తిలో పిఎసిఎస్ గోడౌన్ ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే డిసిసిబి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు దేశానికే వెన్నెముక అనే నానుడిని నిజం చేసేలా తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ చేశామని, ఈనెల 26 నుండి రైతు భరోసా కార్యక్రమాలను అమలు చేయనున్నదని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సమయంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో రుణమాఫీ చేశామని చెప్పారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశామని ,రెండు లక్షల కన్నా పైనున్న రైతుల రుణాలు కూడా మాఫీ చేస్తున్నామని, ఎంతోమంది కోపరేటివ్ బ్యాంకులో రుణాలున్న వారు కూడా ఇందులో ఉన్నారని తెలిపారు. ఈనెల 26 నుండి రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి వారందరికీ రైతు రుణమాఫీ ఇస్తామని, వారం, పది రోజులలో రైతుల అకౌంట్లో ఈ డబ్బులు జమ కానున్నాయని ఆయన తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం 26 నుండి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేయనున్నదని చెప్పారు. 10 ఏళ్లలో రాష్ట్రప్రభుత్వం ఏ ఒక్కరికి ఇండ్లు కట్టించలేదని అన్నారు. రానున్న పది, పదిహేను రోజుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద విడతకు 6000 చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలను ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉండి గత సంవత్సరం కనీసం 20 రోజులు పని చేసిన వారందరికీ వారి అకౌంట్లో డబ్బులు పడనున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ,వీటన్నింటిని గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లోనే నిర్ణయం తీసుకుంటామని, పై నాలుగు పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తాగలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ నాలుగు నెలలు పార్లమెంటు ఎన్నికలతో గడిచిపోయిందని, ఎనిమిది నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేశామని చెప్పారు. తిప్పర్తి జంక్షన్ అభివృద్ధికి తొమ్మిది కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ రైతు రుణమాఫీలో నల్గొండ జిల్లానే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకోవాలని, త్వరలోనే తిప్పర్తి సహకార బ్యాంకుకు స్థలాన్ని మంజూరు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,తహసిల్దార్ ,మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు .




## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు...



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 20** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 34 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# అంతర్‌రాష్ట్ర దొంగల పట్టుబడి

### నలుగురు నిందితులు అరెస్టు..
### 50 వేల విలువ గల 02 కిలోల గంజాయి,04 బైక్ లు, ఒక లెనోవా ట్యాబ్ స్వాధీనం

**నార్కట్‌పల్లి,జనవరి 20 ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి విక్రయిస్తూ, గంజాయి తాగుటకు బానిసలై బైక్ దొంగతనాలు చేస్తూ వాటి పై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లలల్లో దొంగతనాలకి పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీస్ – కె.శివరాం రెడ్డి డీఎస్పీ నల్గొండ. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుల 1) కొడావత్ విక్రమ్ వికీరి తండ్రి శంకర్, వయస్సు:21 సంవత్సరాలు, వృత్తి:ఆటో డ్రైవర్, గ్రామం, నామ నాయక్ తండా, పసునూరు నాంపల్లి మండలం. నల్లగొండ జిల్లా. ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

2)వద్త్య నాగరాజు చింటూ లిప్ట తండ్రి గోపాల్, వయస్సు:20 సంవత్సరాలు, వృత్తి, పెయింటింగ్, గ్రామం:దంజిరాల్ తండా, మల్లేపల్లి మండలం, నల్లగొండ జిల్లా. ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

3)ధనావత్ సందీప్ నాయక్ సొల్లు శాండీ తండ్రి శ్రీను, వయస్సు :24 సంవత్సరాలు, వృత్తి:ఎలక్ట్రిషన్, గ్రామం:కాల్వ తండా, మిర్యాలగూడ మండలం, నల్లగొండ జిల్లా. ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

4)జరుప్లా నవీన్ కుమార్ ముజ్జు తండ్రి హరి,వయస్సు:19 సంవత్సరాలు. వృత్తి: ఆటో డ్రైవర్, గ్రామం:తుంబాయి తండా, సంస్థాన్ నారాయణపురం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నార్కెట్ పల్లి సిబ్బంది 20.01.2025 న నమ్మదగిన సమాచారం మేరకు నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల మద్రాస్ ఫిల్టర్ కాఫి కి దగ్గరలో ఉదయం అందాజా 06:00 గంటల సమయములో నిందితులు నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల ఉన్న మహాత్మా గాంధీ యునివర్సిటి మరియు కామినేని కాలేజి



స్టూడెంట్స్ కు మరియు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయి అమ్మడం కొరకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం మేరకు నార్కెట్ పల్లి శ్రీ. డి.క్రాంతి కుమార్, వారి సిబ్బందితో గ్రామ శివారు లో మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో వెళ్ళి అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను పట్టుబడి చేసి వారిని విచారించగా నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం హైదరాబాద్ లో 2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని నార్కెట్‌పల్లి కి దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై వచ్చినారు. అట్టి గంజాయిని నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో గంజాయి తాగే వారికి నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల ఉన్న కాలేజి స్టూడెంట్స్ కు మరియు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని చిన్న చిన్న పాకెట్ల లో తయారు చేసి అమ్మాలని ప్రయత్నిస్తుండగా సోమవారం ఉదయం 07:15 గంటలకు నార్కెట్పల్లి గ్రామ శివారులో పట్టుబడి చేసి నిందితుల వద్ద నుండి 2 కేజి ల విలువగల గంజాయి,4 ద్విచక్ర వాహనాలు 1 లేనోవా టాబ్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల పై గతం లో, మైనర్ గా ఉన్న సమయం నుండి గంజాయి కు అలవాటు పడి దొంగతనలు చేస్తూ ఉండటం తో హయత్ నగర్, ఎల్‌బి నగర్, యాచారం,చౌటుప్పల్, సరూర్ నగర్, అచ్చంపేట, అబ్దుల్లాపూర్ మెట్, ఘట్కేసర్, ఆదిబట్ల, త్రిపురారం, నాచారం, కొండమల్లేపల్లి, దేవరకొండ, శ్రీ.శ్రీ నగర్ పోలీసు స్టేషన్ లల్లో సుమారు 50 కేసులల్లో నిందితులుగా వుండి అరెస్టు అయ్యి జైల్ కి వెళ్లోచ్చారు. అయిన వారి ప్రవర్తనలో మార్పు రాక, చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాను అనుకున్న పథకం ప్రకారముగా గంజాయి విక్రయించడంతో పాటు ఒక ఇనుప రాడ్డు సహాయముతో రాత్రి సమయంలో తాళం వేసి వున్న ఇండ్లను లక్షంగా చేసుకొని తాళం పగులగొట్టి, తాళం పగలగొట్టడం తో పాటు ద్విచక్ర వాహల దొంగతనాలకి పాల్పడుతున్నారు.ఇట్టి కేసును నల్గొండ డిసిపి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ నాగరాజు ఆద్వర్యంలో నార్కెట్ పల్లి ఎస్సై క్రాంతి కుమార్ వారి సిబ్బంది ఆంజనేయులు, రాము, సత్యనారాయన, అ ఖిల్, గిరిబాబు, తిరుమల్, శివశంకర్, మహేశ్, హరిప్రసాద్, సాయి కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించనైనది. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, మరియు ఎవరైనా వినియోగించినా/వాడినా ఉపేక్షించేది లేదు: జిల్లా యస్పి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి, సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించనైనది.గంజాయి, మాదక ద్రవ్యాలు విక్రయాల గురించి గాని, సేవించే వ్యక్తుల గురించి, ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిసిన వెంటనే, డయల్ 100 మరియు డయల్ 8712670266 ద్వారా లేదా నేరుగా మా పోలీసు సిబ్బందికి లకు తెలియజేయవచ్చును. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరుకుంటున్నాము. అలాగే జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహిస్తూ, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టామని తెలిపారు.జిల్లా ప్రజలు కూడా మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో, షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి, జనవరి 20 ప్రభాతవార్త:*



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర 3దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు . ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజులా రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కోసం పని చేస్తా

*అడ్డగూడూరు, జనవరి 20 ప్రభాతవార్త:*



తన జన్మస్థలం ధర్మారంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పనిచేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో నూతనంగా 12లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని తనకు వచ్చిన ఈ అవకాశాన్ని స్వార్థం కోసం కాకుండా ప్రజల సంక్షేమానికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, నాయకులు ఇటీకాల చిరంజీవి, నిమ్మనగోటి జోజీ, కత్తుల రమేష్, లాదినేని నాగయ్య, పూర్ణచందర్, ముత్తయ్య, నాగయ్య, చంద్రయ్య, కొమరయ్య, యాదయ్య, నరసింహ, వెంకన్న, నర్సింగరావు, సైదులు, గంగయ్య అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలుసంక్షేమ పథకాలు

*బీబీనగర్ జనవరి 20, ప్రభాతవార్త*



: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా పారదర్శకంగా సర్వే చేపట్టాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ అన్నారు. సోమవారం బీబీనగర్ మండలం లోని మహాదేవ్ పూర్, మక్త అనంతారం గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలసి నిశితంగా పరిశీలించారు. మక్త అనంతారంలో నీటి తో చెరువు మునిగి ఉన్న భూములకు రైతు భరోసా వర్తింపజేయడం జరగకూడదన్నారు. వ్యవసాయానికి యోగ్యం కాని భూములను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి మార్గదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. సర్వే నంబర్లు లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా పరిశీలించారు. రైతు భరోసాలు అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదని రాళ్లు, గుట్టలు ఇండ్ల వెంచర్లు, లేఅవుట్ లు, నాలా భూముల వంటివి జాబితా నుండి తొలగించాలన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించడానికి నియమించిన టీంలు వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్ స్పష్టంగా నమోదు చేయాలన్నారు, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు. రేషన్ కార్డు దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల తహసీల్దార్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సివిల్ సప్లై అధికారి వనజాత, మండల ప్రత్యేక అధికారి సుహాసిని, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఆర్ఐ వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి జనవరి 20 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామం లో శ్రీబీబీ హైస్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అనంతరం విద్యార్థులతో మాట్లాడి పదవ తరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించలని ఎమ్మెల్యే వారికి సూచించారు అనంతరం వారికి ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిని చేశారు అదేవిధంగా తిరుమలగిరిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అందరూ చేరాలని కోరారు. 30 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. తొండ గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు

# కలెక్టరేట్ లో ప్రత్యేక బ్యాకింగ్ సేవలు ఎస్బిఐ బ్రాంచి నీ ప్రారంభించిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



ఉద్యోగులు, ప్రజల కొరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా బ్యాంకింగ్ సేవలు ప్రారంభించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్ బి ఐ ఇంటెన్సివ్ బ్రాంచ్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాష్ లావాదేవీలు అలాగే సాయంత్రం 6 గంటల వరకు క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు, ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ట్రెజరి ద్వారా జరిగే ప్రభుత్వ లావాదేవీలు ఈ బ్యాంక్ ద్వారా జరపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజనల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్, యల్ డి యమ్ బాపూజీ, బ్యాంక్ మేనేజర్ అఖిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

*మోతె.. జనవరి 20 ప్రభాతవార్త..*



.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కంబాలపల్లి రాములుపై పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలంటూ భోజన విరామ సమయంలో మండలంలోని రావికుంట తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు సింహాద్రి, ఆర్.విజయ, కె.సైదులు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల సంఘం 2025 క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా విద్యాధికారి భాను నాయక్, ప్రిన్సిపల్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ యాదయ్య ఉపాధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి విజయ నాయక్, సంయుక్త కార్యదర్శి రాజమోహన్, కోశాధికారి పాండయ్య మద్దిమడుగు సైదులు, ప్రభాకర్ రెడ్డి వేముల, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరుగుతున్న మహాసభల సందర్భంగా మొదటి రోజు 25 న భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. బహిరంగ సభకు ప్రజలు వెలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు గార్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జరుగు మహాసభల జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోట గోపి చెరుకు ఏకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్ సిపిఎం వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు సాయికుమార్, పిండిగ నాగమణి సీపీఎం జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య షేక్ జహంగీర్ అర్వపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో యాదవులను సంఘటిత పరుస్తాం

## -రాష్ట్ర యాదవ విద్యావంతులవేదిక ఉపాధ్యక్షురాలు

### డాక్టర్ రమాదేవియాదవ్

*మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త*



రాజకీయ, అర్థిక, సామాజిక, విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్న అవకాశాల్ని వినియోగించుకోనేలా యాదవులందరిని చైతన్యపర్చడంతోపాటు అటు వైపు వారిని సంఘటిత పరుస్తామని తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవియాదవ్అన్నారు. ఈనెల 19న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రాష్ట్ర విద్యావంతులవేదిక కార్యవర్గ సమావేశంలో మిర్యాలగూడ ప్రాంతంలో సామాన్య కుటుంబంలో పుట్టి..అన్ని ఇబ్బందులను దాటుకుంటూ డాక్టర్‌గా ఎదిగిన అమెను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్ నియామకపత్రాన్నిఅందజేశారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు, తమ వైద్య వృత్తితో పాటు సమాజ సేవలో భాగంగా సామాజిక స్పృహ కలిగించేఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన అమె రాష్ట్రస్థాయి పదవిలో నియమితులైన సందర్భంగా సోమవారం స్థానికంగా అమె విలేకర్లతో మాట్లాడుతూవెనుకబడిన యాదవ సామాజిక వర్గాన్ని చైతన్యపరిచి, వివిధ రంగాల్లో ఉన్న యాదవ మేధావులను సమీకరించి వారి అలోచన మేరకు ప్రత్యేకమైనకార్యాచరణతో సమాజాభివృద్ధిలో వారు పాలుపంచుకునేలా భాగస్వామ్యం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన అఖిల భారతయాదవ సంఘం మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంధ్రనాథ్‌యాదవ్, సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి అర్.లక్ష్మణ్‌యాదవ్‌లకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ సందర్భంగా అమెను పలువురు సంఘం నాయకులు అభినందించారు.

## పథకాల ఎంపికకు గ్రామసభల ఏర్పాటు

*మాడుగులపల్లి, జనవరి 20 ప్రభాతవార్త*

.తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న,1) రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు,2)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, భూమి లేని ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ఆర్థికసాయం 3)రేషన్ కార్డుల జారికై, అర్హులైనా వారికి రేషన్ కార్డుల జారి, 4)ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ల కొరకు మండలం లోఉన్న మొత్తం 28 గ్రామాలకు, విడతల వారిగా జనవరి 21 నుండి 24తారీకు వరకు, గ్రామాలలో, గ్రామసభలను, పంచాయతీ రాజ్ చట్టం 2018 యందలి సెక్షన్ (6) ప్రకారం పై పథకముల ఎంపిక కొరకు గ్రామ సభలను,జనవరి 21న, కేశవ పురం, మాచన పల్లి, గోపాల పురం, కన్నెకల్, గారకుంట పాలెం, అభంగ పురం, దాచారం లలో, జనవరి 22 న, ధర్మపురం, చెరువుపల్లి, కొత్తగూడెం, మాడుగులపల్లి, నారాయణ పురం, గజాల పురం, పూసల పాడు, లలో, జనవరి 23న, కుక్కడం, గంధ్రవాని గూడెం, ఇసుక బావి గూడెం, సీత్యా తండా, బొమ్మకల్, కల్వల పాలెం, ఆగమోత్కూర్ లలో, జనవరి 28 న, ఇందుగుల, చిరుమర్తి, పోరెడ్డి గూడెం, గురప్ప గూడెం, భీమన పల్లి, తోపు చర్ల, పాముల పాడు గ్రామాలలో,మండల ఆధికారులు, ఎమ్ ఆర్ ఓ, ఎమ్ పి డి ఓ, ఎమ్ ఈ ఓ, ఎమ్ ఏ ఓ, ఏపీ ఓ, ఏ పి ఎమ్, ల సమక్షంలో నిర్వహించనున్నట్లు (ఎమ్ పి డి ఓ ) తిరుమల స్వామి ప్రకటనలో తెలిపారు.

## రైతు ధర్నా కు పర్మిషన్ ఇవ్వని ప్రభుత్వం

*:మాడుగులపల్లి, జనవరి 20 ప్రభాతవార్త.*

రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న, విధానాలకు వ్యతిరేకంగా,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ వద్ద రైతు ధర్నాను నిర్వహించ తలపెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ కి, రైతులకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం ,కుంటి సాకుల తో పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రం లో ఎండగడుతామని (బిఆర్ఎస్) పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ప్రభుత్వాన్ని, అనుమతి నిరకరించిన పోలీసులను నిలాదీశారు.

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

*త్రిపురారంప్రభాతవార్త:*

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములపై దాడికి పాల్పడిన వారిపై చట్టరీ త్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలు ఉపాధ్యాయ సంఘాలు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశాయి. మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీజీ యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణావత్ సైదులు నాయక్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. మల్లారెడ్డి లు మాట్లాడుతూ సమాజానికి మార్గ నిర్దేశకులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుల్ని అకారణంగా కొందరు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా దాడికి పాల్పడడం గర్హనీయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు ఎం రామారావు ఈ వెంకటేశ్వర్లు, ఆచారిని, లక్ష్మయ్య, ఎండి ఇనాయతుల్లా, గోవర్ధన్ రెడ్డి, రాములు, జ్యోతి,మోతిలాల్, లక్ష్మీ, రమణ,రాధ, విజయ సంపత్ తదితరు లున్నారు.

## నేటి నుండి గ్రామసభలు

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీల లో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం నేరేడుచర్ల మండలంలో ని గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, తహసిల్దార్ సురగి సైదులు లు సోమవారం తెలిపారు, ఈనెల 21న దాచారం, దిర్శించర్ల, ఫతేపురం, పెంచికల్ దిన్న, 22న బోడలు దిన్న, బూర్గుల తండా, కల్లూరు, సోమవరం 23న చిల్లేపల్లి, కందుల వారి గూడెం, మేడారం పులగం బండ తండ, 24న బక్కయ్య గూడెం, రొల్ల వారి గూడెం, వైకుంఠాపురం, ఎల్లారం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అర్హులైన లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## రాష్ట్రంలో అప్రకటిత అత్యయక పరిస్థితులు నెలకొన్నాయి

*త్రిపురారం.ప్రభాతవార్త*



: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను మభ్యపెట్టి పథకాలతో సాగిస్తున్న పాలనను నిలదీసిన ప్రతిపక్ష పార్టీల నాయకులకు పై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో అప్రకటిత అత్యేక పరిస్థితులు నెలకొన్నట్లు కనపడుతున్నాయని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రశ్నించిన ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ శాంతియుతంగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరసనలు తెలియజేసే అవకాశం లేకుండా పోలీస్ పాలన సాగిస్తున్నారన్నారు. అందులో భాగంగానే పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించడం, రైతు సమస్యలతో ప్రజాస్వామ్యబద్ధంగా ఈనెల 21న నల్లగొండలో నిరసన తెలియ చేసేందుకు చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి అనుమతులు నిరాకరించడం గర్హనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉందన్నారు. రైతులతోపాటు అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని, రేవంత్ రెడ్డి అంటేనే మోసం అన్నారు. కాంగ్రెస్ నాయకులు అసహనాన్ని గురై టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల పై భౌతికదారులకు పాల్పడడం శోచనీయ మన్నారు. ప్రజల పక్షాన కేటీఆర్ ఎక్కడ ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజలు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు పాల్గొంటున్నారన్నారు. గ్రామ సభల పేరుతో గ్రామాల్లోకి వచ్చే అధికారులను ప్రభుత్వ సంక్షేమ పథకాలు పై నిలదీయాలన్నారు. ప్రజా పాలనలో పెట్టిన దరఖాస్తులు అమలుకు నోచుకోక, గ్రామ సభల పేరుతో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను మళ్లీ దరఖాస్తు చేసుకోమనడం అనాలోచిత చర్య అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతు సంక్షేమనీకే పని చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, పార్క్స్ వైస్ చైర్మన్ గుండె బో యిన వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు రాయి నబోయిన వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, కాంతారావు, షేక్ దస్తగిరి,బైరం కృష్ణ, వెంకటేశ్వర్లు, యాదయ్య తదితరులున్నారు

## మిర్యాలగూడ వార్త

## ప్రధానోపాధ్య యు డి పైదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

*తుంగతుర్తి జనవరి 21. ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా జడ్పిహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు శ్రీ కంబాల రాములు పై దాడి కి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు నవీన్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన దాడిని ఖండిస్తూ డిటిఎఫ్ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్ .సహదేవ్ యాకయ్య కృష్ణవేణి. ఆకారపు రవికుమార్. రాజన్న. రాజు తదితరులు పాల్గొన్నారు

## పశువుల సమగ్ర సమాచారాన్ని అందజేయాలి

*మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త*



అఖిల భారత పశుగణన అధ్వ ర్యంలో మిర్యాలగూడ మం డలంలో చేపడుతున్న పశుగ ణనలో పాల్గొనే గణకులకు తమ ఇంట్లో గల పశువుల సమగ్ర సమాచారాన్ని అందించాలని మిర్యాల గూడ మండల పశువైదా ్యధికారిణి డాక్టర్ నాయిని దుర్గాం మాదేవి అన్నారు.పశుగణనలో భాగంగా సోమవారం మండలంలోని అలగడప, యాద్గార్‌పల్లి, ఉట్లపల్లి, తుంగపాడ్, ఈదులగూడెం, నందిపాడ్ గ్రామాల్లోనిర్వహించిన పశువుల సమగ్ర సర్వే సందర్భంగా అమె మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధరంగాల్లో ప్రధాన, స్థూల జాతీయోత్పత్తిలో కీలకమైనపశు సంపద సమగ్ర సమాచారంతో పశుసంవర్ధకశాఖ ద్వారా అమలు చేసే పాలు పథకాల రూపకల్పనతో పాటు వనరు కేటాయింపు, మెరుగైనవ్యాధి నివారణ చర్యలతో పాటు ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ పశుగణన సర్వేకు రైతులు అందరూ సహరించాలన్నారు.

## గ్రామ కార్యదర్శిపై కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు

*మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడ ుతుంద ంటూ గ్రామస ్తులుసో మవారం జిల్లా కలెక్టర్ కార్యా లయంలో ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదుదారులు వల్దాస్ సురేష్, నాగరాజు, చిరంజీవి, కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్లకు రిజిస్ట్రేషన్ పేరిట డబ్బులు డ్రా చేసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండానే తిప్పుతుందన్నారు. ప్రభుత్వ భూములను సొంత భూములుగా చూపిస్తూ పంచాయతీ రికార్డులకు ఎక్కించి పెద్ద ఎత్తునడబ్బులు దండుకుంటుందన్నారు. గ్రామ పంచాయతీ నుండి జారీ చేసే నివాస, అస్థి, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేస్తుందని అరోపించారు. అవంతీపురం పంచాయతీ పరిధిలో సుమారు 20 ఎకరాల అక్రమ లే అవుట్‌లు ఉన్నాయని వాటిపైచర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామంలో దోమలు, కోతుల బెడద అధికంగా ఉన్నప్పటికీ పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు చేపట్టలేదన్నారు.ఈ అవినీతిపై కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

<u>మేళ్లచెరువు జనవరి 20 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వఅర ్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ దాతలు కోలా శ్రీనివాసరావు కుమారి దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్ర మాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక



శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,ఓరుగంటి నర్సి ంహారావు,సు ంకరబోయిన చందర్‌రావు,చాగంరెడ్డి గోవిందరెడ్డి,మామిడి గణేష్,కమతం శ్రీనివాసరావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డి. ధర్మకర్తలు, అధిక

# ఆధార్ సెంటర్‌లో మార్పులు, చేర్పులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

**- సమస్యను అధికారులు పట్టించుకొని ఇబ్బందులు తొలగించాలి**

**- మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ**

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ నియోజకవర్గవా ్యప్తంగా ఆధార్ కేంద్రాల్లో పేర్లలో తప్పులు, ఇతర మార్పులు, చేర్పులు జరగక సామాన్య ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస ్యను సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం పరిష్కరించి ఇబ్బందులను తొలగించాలని మాజీ డీసీసి ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూ ర్ అలీ అన్నారు. ఈ విషయమై ఆధార్ ఇబ్బందుల విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నాగారు ్జనరెడ్డి,మున్సి పల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డిలకు ఈ సందర్భంగా వినతిపత్రం అందించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని పేదకూలీలు, గ్రామీణ ప్రజలు ఆధార్‌లలో ఉన్న తప్పులను సరి చేయించుకోలేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు పొందలేక



ఆవేదన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థులకు, ఇతర దేశాలకు వెళ్లే వారికి సైతం ఆధార్ కార్డులో మార్పులు చేయకపోవడంతో సాంకేతికంగా సమస్యలు తలెత్తి ఉపకార వేతనాలతోపాటు ఉపాధి అవకాశాలు పొందలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఆధార్ కార్డుల్లో మార్పుల కోసం ఆధార్‌కేంద్రాల చుట్టూ తిరుగుతూ నెలల తరబడి గ్రామీణ ప్రజలు, కూ లీలు, వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాల్లో ప్రజలు పడుతున్న అవస్థలను, ఇబ్బందులను పరిష్కరించి వారి కుటుంబాలకు ఆసరాగా మారాలని కోరారు.

# వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ లెజెండ్ కమిటీల ఎన్నిక

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి పట్టణ వాసవి క్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్‌ల నిర్వాహక కమిటీలను ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులుగా కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదరి ్శగా వీరవెల్లి వెంకటేశ్వర్లు(కొండలు), ట్రెజరరీగా ఉప్పల వెంకటేశ్వర్లును అలాగే వాసవి, వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలిగా పొలిశెట్టి ఝాన్సీరాణి, ప్రధాన కార్యదర్శిగా త్రిపురశెట్టి ప్రవల్లిక, కోశాధికారిగా కొండలీల లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కా ర్యక్రమానికి ఉమ్మడి జిల్లాల వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పాల్గొని వారి చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే కమిటి కార్యవర్గం సైతం పదవీ స్వీకారం చేశారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ రాంనరేష్,ఆర్యవైశ్య



సంఘంనాయకులు వంగవీటి గురుమూర్తి, లోకేశ్వరరా వు,బిక్కుమళ్ల కృష్ణ,శబరి,కొత్త లక్ష ్మణ్,పబ్బ గీత,గజ్జి ప్రభాకర్,దాసా నాగేశ ్వరరావు,మట్టపల్లి శ్రీమన్నారాయణ,కండె వెంకటేశ్వర్లు,పొలిశెట్టి వెంకటేశ్వర్లు తదితర నా యకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త</u>

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి జాయింట్ సెక్రటరీ చామకూరి శ్రీధర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు రెండు నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ క్యాలెండర్‌లో చిత్రాలతో పేర్కొనడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంజునాయక్,దొంగరి వెంకటేశ్వర్లు,గల్లా వెంకటేశ్వర్లు,ఆదెర్ల శ్రీనివాసరెడ్డి,కారింగుల వెంకటేశ్వర్లు,కుక్కడపు మహేష్‌గౌడ్,కోలపూడి యోహాన్,భాస్కర్‌నాయక్,సుదర్శన్,చిరంజీవి,గణేష్,రాము,కోడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మంద కృష్ణ మాదిగను అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు**

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త</u>

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అవమానపరిచే విధంగా అసభ్య పదజాలంతో దూషించిన పశువుల రామ్మూర్తిపై చర్య తీసుకోవాలని ఎంఆర్‌ఎస్ పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు చి ంత్రియాల నాగయ్య, మంద నాగరాజులు సోమవారం హుజూర్‌నగర్ పోలీసులకు ఇచ్చిన ఫిరా ్యదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో రామూ ్మర్తి మంద కృష్ణ మాదిగను,వర్గీకరణను అవహేళన చేస్తూ మాట్లాడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవమానకరంగా మాట్లాడిన రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రవీంద్ర మాదిగ,బచ్చలకూరి ప్రసాద్,గల్లా వెంకట ేశ్వర్లు,మీసాల శరత్‌బాబు,మంద వెంకటేశ్వ ర్లు,నాగేశ్వరరావు,మాదాసు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## శ్రీస్వయంభు ఆలయమునకు ఫ్రిజ్ బహుకరణ

<u>మేళ్లచెరువు జనవరి 20 ప్రభాతవార్త</u>



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల సౌకర్యం కోసం భద్రావతి భావనారుషి దేవాలయం వారు, బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ వారు కలిసి ఫ్రిజ్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమాల్లో దాతలు సామినేని రంగారావు,మామిడి కొండలు,దామెర్ల అంజితోపాటు ఆలయ బా ధ్యులు,ధర్మకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాలను శ్రద్ధగా తెలియచేయాలి

**- డీసీవో గజవెల్లి శ్రీనివాసరావు**

<u>మేళ్లచెరువు జనవరి 20 ప్రభాతవార్త</u>

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్‌ల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ గజవెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సభల్లో ప్రభుత్వ ప్రజా సంక్షేమపథకాలు, లబ్ధిదారుల వివరాలు శ్రద్ధగా వివరించాలని అన్నారు. 21న మంగళవారం ఉదయం కందిబండ, వేపలమాదారం, పగలు నల్లబండగూడెం, మంగలికుంటతండా, 22 బుధవారం ఉదయం రేవూరు, వెల్లటూరు, పగలు రామాంజనేయతండా,హేమ్లత ండా, 23 గురువారం ఉదయం మేళ్లచెరువు, రామాపురం, వెంకటరామాపురం, పగలు యతిరాజపురంతండ, కప్పలకుంటతండా గ్రామ పంచాయితీలలో గ్రామ స భలను శ్రద్ధగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని, గ్రామ సభల గురించి గ్రామాల్లో టమకాలు వేయించా లని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జ్యోతి,ఎంపిడివో ఖాజ అజ్గర్ అలీ, గ్రామ పంచాయితీల స్పెషల్ ఆఫీసర్లు,కార్యదర్శులు,అన్ని శాఖల అధికారులు పా ల్గొన్నారు.

## ఈనెల 22న ఉచిత హెల్త్ క్యాంప్

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో ఈనెల 22న బుధవారం నిర్వహించనున్న హెల్త్ క్యాంప్ కరపత్రాన్ని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, నేరేడుచర్ల మాజీ జడ్పీటిసి రాపోలు నర్సయ ్యలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్‌లో గుండె, కిడ్నీ, ఎముకలకు సంబంధించిన వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ ్స ఫెలోషిప్ అధ్యక్షులు సతీష్, చైర్మన్ కృపాదానం, గౌరవ అధ్యక్షులు జె.జె.ఉదయబాబు,ఆర్.ఫిలిఫ్సి,కె.ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరీషుని హుండీ ఆదాయం లెక్కింపు

**యాదగిరీషుని హుండీ ఆదాయం లెక్కింపు**

**-రూ.3,17,13,590లు సమకూరిన ఆదాయం**

**-వివరాలు వెల్లడించిన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు**



*యాదగిరిగుట్ట జనవరి 20 ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో సోమవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు పర్యవేక్షణలో కొండ క్రింద సత్యనారాయణ స్వామి వ్రాత మండపంలో హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని భాస్కరరావు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం అక్షరాల నాలుగు కోట్ల పదిహేడు లక్షల పదమూడు వేయిల ఐదు వందల తొంభైయారు రూపాయలు సమకూరాయని, అదేవిధంగా మిశ్రమ బంగారము 2.23 కేజీలు,మిశ్రమవెండి 7.50 కేజీలు, విదేశీ రూపాయలైన అమెరికా 1721డాలర్లు, ఆస్ట్రేలియా 195 డాలర్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్స్, యూఏఈ 490 దిరమ్స్, నేపాల్ 110 రుపిస్, సౌదీ అరేబియన్ 39 రియల్, సింగపూర్ 62 డాలర్స్, కతర్ 12 రియల్, ఒమన్ 702 బైస, కెనడా 15 డాలర్స్, మలేసియా 122 రింగ్గిట్స్, కొరియా 1000 వన్, బాంగ్లాదేశ్ 170 టక్కా, పిలిపినిస్ 1000 పెసో, శ్రీలంక 270 రూపీ, జార్జియా 25, థాయిలాండ్ 20 బహట్, ఇండోనేసియా 1000 రూపీయ్య, గయన 100 డాలర్, యూరో 15, హాంగ్ కాంగ్ 100 డాలర్స్ సమకూరినట్లు భాస్కరరావు తెలిపారు.

## వీరశైవ లింగాయత్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### -మండల అధ్యక్షుడిగా కొన్నే రమేష్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా వీరశైవ సమాజాము లింగాయత్ ప్రతినిధులు యాదగిరిగుట్ట మండలంలోని వీరశైవులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షుడిగా కొన్నే రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు కడపల సాంబయ్య, జిల్లా అధ్యక్షులు జిలుగు అడివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప, కోశాధికారి సంకూరి వీరకుమార్, మోటకొండూరు మండల అధ్యక్షులు ఆకుల కోటేశ్వర్ సమక్షంలో యాదగిరిగుట్ట మండలం వీరశైవ లింగాయత్ ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా శంకు కోటేశ్వర్, మండల అధ్యక్షులుగా కొన్నే రమేష్, ఉపాధ్యక్షులుగా అంబేద భవానందం, యాలాల నవీన్, మండల ప్రధాన



కార్యదర్శిగా బద్ద అమర్నాథ్, సహాయ కార్యదర్శులుగా లింగాపురం నాగేందర్, కనకంటి నగేష్, మండల కోశాధికారిగా ఆలూరు ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీకి మండలం నుండి బద్ద వైద్యనాథ్, విభూతి మురళి, సోషల్ మీడియా మరియు లీగల్ అడ్వైజర్ కనకంటి సోమేష్, కార్య నిర్వహణ పర్యవేక్షణ కమిటీ అంబేద రాజేష్, యాలాల సోమేశ్, కొన్నే అరుణ్,ఆలూరి నాగార్జున, బద్ద విశ్వనాథ్ ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూన కారనక్రమంలో మాట్లాడుతూ .. యాదగిరిగుట్టలో వీరశైవసత్రం, బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## నేటి నుండి 24 వరకు గ్రామ సభలు

*తుర్కపల్లి జనవరి 20 ప్రభాతవార్త*

నేటి నుండి 24వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు నాలుగు టీములుగా విభజించినట్లు తెలిపారు. ఒక్కరోజుకు 8 గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న వెంకటాపూర్ ,వేల్పుపల్లి, తిరుమలపూర్, కోనాపూర్, పెద్ద తండా, బద్దు తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి 22న బబ్లు నాయక్ తండ ,ధర్మారం, గోపాల్పూర్, ఇబ్రహీంపూర్, చొక్ల తండ, జేతురాం తండా, బిలియా నాయక్ తండ, ఇంద్రనగర్ 23న చిన్న లక్ష్మాపూర్, దత్తాయిపల్లి, దయ్యం బండ తండా, కొండాపూర్, రాంపూర్ తండా, రామోజీ నాయక్



తండ ,మల్కాపూర్, నాగాయపల్లి 24న గంధ మల్ల ,మాదాపూర్, ములకలపల్లి, తుర్కపల్లి, వాసాలమర్రి ,రుస్తాపూర్ పల్లెపహాడ్, మోతీరాం తండా లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, డి ఈ శైలేందర్, కార్యాలయ సూపరింటెంట్ జే వినోద్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టి ఏ లు, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ శాఖ అధికారులు అధికారులు పాల్గొన్నారు

## సమగ్ర సర్వే వివరాలను ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

*నిర్వహించాలి ఆలేరు జనవరి 20 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే వివరాలను తక్షణమే బహిర్గత పరచి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సమగ్ర సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులలోపు సర్వే వివరాలను ప్రకటిస్తామన్నారు.కాని సమగ్ర సర్వే చేసి రెండు నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్రసర్వే వివరాలను ప్రకటించకుండా జాప్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మం పల్లి శ్రీ రాములు, మాజి సర్పంచ్ దాసి సంతోష్, కుండే సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్,సిద్దిరాజు,తదితరులు పాల్గొన్నారు.






## పారదర్శకంగా నాలుగు సంక్షేమ పథకాల సర్వే

*మోటకొండూర్ ప్రభాతవార్త*



జనవరి 20ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాటూరు గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఇప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు. భూభారతి (ధరణి ) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఇందిరా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి జలాల కోసం రాజపేటలో రైతు జేఏసీ అర్ధనగ్న ప్రదర్శన



*రాజపేట జనవరి 20 ప్రభాతవార్త*

రాజపేట మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో మరో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మూడో రోజు నిరసనగా అర్ధనగ్నంతో ఈ ప్రాంతానికి నీళ్లు రావాలని నిరసన నిర్వహించినట్లు రైతు జేఏసీ రాజపేట మండల కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, పంది రాజు,, మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, మాజీ జెడ్పిటిసి రామకూర గోపాల్, రాష్ట్ర సర్పంచుల ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, నరసాపురం మాజీ సర్పంచి గోపిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, రైతులు వివిధ గ్రామాల జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శిలాఫలకం ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

*అడ్డగూడూరు, జనవరి 20 ప్రభాతవార్త:*

మండలంలోని ధర్మారం గ్రామంలో అంగన్వాడి నూతన భవన నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన శిలాఫలము అదే గ్రామానికి చెందిన మందుల శ్రీకాంత్ మోటార్ సైకిల్ తో ఆదివారం రాత్రి కూల్చడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు

## డ్రైనేజీ నిర్మించాలని కమిషనర్ కు వినతి

*నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో జూలూరి అశోక్ వీదిలో మురుగు కాలువ నిర్మించాలని సోమవారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు, డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, పాదాచారులు, వాహనదారులు జారి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే డ్రైనేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారుఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్



సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి , కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి , బూత్ అధ్యక్షులు కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. జనవరి 20 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు,



లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గరిడేపల్లి లో నేడు గ్రామసభలు

*గరిడేపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై సభలు నిర్వహించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. దీనిలో భాగంగా మండల అధికారులు ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీల వారీగా సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం నుంచి గురువారం వరకు ఈ గ్రామ సభలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 తేదీ అనంతరం అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించిన గ్రామసభలను నిర్వహించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్పెషల్ ఆఫీసర్లను మండల వారీగా కస్టం ఆఫీసర్ల తో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నూతన రేషన్ కార్డులు అందించే విషయాలపై వివరాలు సేకరించనున్నారు. మండల కస్టం అధికారులుగా తాసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ ఏవో పి ఆర్ ఏ ఈ లాంటి మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. ఈనెల 21న గడ్డిపల్లి, గానుగ బండ, గరిడేపల్లి, కీతవారి గూడెం, లక్ష్మీపురం, కావవారిగూడెం, సర్వారం, తాళ్ల మల్కాపురం, 22న అబ్బిరెడ్డిగూడెం, చిన్న గారకుంట తండా, కల్మల్చెర్వు, కోనాయిగూడెం, కోదండరామపురం, ఎల్బీనగర్, కుతుబుషాపురం, రాయని గూడెం , వెలిదండ, వెంకటరాంపురం, 23న గార కుంట తండా, కల్మల్ చెరువు, కొత్తగూడెం, లచ్చ తండా, పరెడ్డిగూడెం, రంగాపురం, పొనుగోడు, రేగుల గడ్డ తండా, 24న అప్పన్నపేట, కట్ట వారి గూడెం, మంగాపురం, రామచంద్రాపురం, శీతల తండా, మర్రికుంట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రాజపేట మాంటిసోరి స్కూల్లో ఘనంగా ఇంటర్ స్కూల్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్

*. రాజాపేట, జనవరి 20 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం ఇంటర్ స్కూల్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ పాల్గొని మాట్లాడారు. అరుంధతి విద్యాలయాల వ్యవస్థాపకులు దశరథ గౌడ్ కౌసల్య, కీసర అరుంధతి విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రసన్న, రాజపేట విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుహాన్న, రాజపేట మాంటిస్సోరి స్కూల్ ప్రిన్సిపల్ లలితాదేవి లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా



ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని దీంతో ఆరోగ్యం, మేధాశక్తి పెరుగుతుం దన్నారు. పాటల ప్రాము ఖ్యత ను ఆయన వివరించారు. అరుంధతి విద్యాలయాల వ్యవ స్థాపకులు దశరథ గౌడ్ మా ట్లా డుతూ నేటి బాలలే రేపటి పౌ రులని వారి చేతుల్లోనే దేశ భ విష్య త్తు దాగి ఉందన్నారు. పాటలతో వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవరుతాయన్నారు. అందుకోసమే ప్రతి సంవత్సరం పాఠశాలల లో అన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ఆలేరు మున్సిపాలిటీ వార్డు సభలు

*ఆలేరు జనవరి 20 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపాలిటీ మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు వార్డు సభలు నిర్వహిస్తామని పుర కమిషనరు కె. లక్ష్మి సోమవారం చెప్పారు. మొదటి రోజైన మంగళవారం 1,10,11 వార్డులు, బుధవారం 3,4,5 వార్డులు, గురువారం 6,7,8 వార్డులు, శుక్రవారం 2,9,12 వార్డులకు సంబంధించి వార్డు సభలు జరుగుతాయన్నారు. రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ భరోసా పథకాలకు సంబంధించి అర్హతలు ఉన్నవారు వార్డు సభలలో దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. 21న కందిగడ్డతండ, శర్బనపురం, మంతపురి, రాఘవపురం, 22న కొల్లూరు, టంగుటూరు, శ్రీనివాసపురం, మందనపల్లి, 23న గుండ్లగూడెం, గొలనుకొండ, సాయిగూడెం, భైరాంనగర్, 24న కొలనుపాక, శారాజీపేట, తుర్కుగూడెం, పటేలుగూడెంలో గ్రామసభలు జరుగుతాయన్నారు. రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హతలు ఉన్నవారు గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయ వచ్చన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలు కోసం నేటి నుంచి గ్రామ సభలు ఎంపీడీవో

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి*

20తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న నాలుగు పథకాలు అమలు కోసం గ్రామ సభలలో ఎంపిక చేయడంకోసం నేటి నుంచి మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో ఈ నెల 21న కదిరిరేణుగూడెం,అమ్మనబోలు, చందపల్లి ,కొండాపురం, నాంచారిపేట, పెద్దబావి 22న తేర్యాల, చామాపూర్, గిరిబోయిన గూడెం, ఇక్కుర్తి కాటపల్లి, 23న అబిద్ నగర్,వాడ,కదిరేణి గూడెం, మాటూరు,మోటకొండూర్,24న దిలావర్పూర్ ముత్తిరెడ్డిగూడెం సికిందర్ నగర్ వర్దూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇందిర తెలిపారు

## పి ఆర్ టి యు టి ఎస్ అధికారిగా అభ్యర్థులను గెలిపించుకోవాలి

*తుర్కపల్లి, జనవరి 20 ప్రభాతవార్త*

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు టి ఎస్ అధికారులకు అభ్యర్థులను గెలిపించుకోవాలని అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు బల్ల ఉపేందర్ రావు లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు బాషెట్టి విష్ణు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. తద్వారా పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. సత్యం రాజగోపాల్ నీల రమేష్ , మండల అసోసియేట్ అధ్యక్షులు గంధం శ్రీధర్ మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ కార్యదర్శి యాకూబ్ అలి విశ్వేశ్వరరావు , మీనా పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక


*హుజూర్ నగర్ రూరల్, జనవరి20, ప్రభాతవార్త:*



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తహసీల్దార్ నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల21నుండి24 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారులను గుర్తించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధిహామీ పథకంలో కనీసం20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల ఎంపిక, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21న అమరవరం , వేపల సింగారం గ్రామాల్లో ,22 న లింగగిరి , బూరుగడ్డ, అంజలిపురం ల లో ,23 న గోపాలపురం , శ్రీనివాసాపురం , సీతారాంపురం , కరక్కాయలగూడెం లో , 24 న మర్రిగూడెం , లక్కవరం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ సభల్లో రెవిన్యూ , పంచాయితీరాజ్ , అగ్రికల్చరల్, సివిల్ సప్లయ్ , గృహనిర్మాణ శాఖల అదికారులు పాల్గొననున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## అన్నదాన సత్ర నూతన కమిటీ ఎన్నిక

*మఠంపల్లి జనవరి 20 ప్రభాతవార్త :*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న పద్మశాలి అన్నదాన సత్ర నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అధ్యక్షుడిగా చిన్న వీరమల్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నామిని కుమారస్వామి శిలువేరు అంజయ్య ముషం నరసింహ కొండ లక్ష్మీనారాయణ గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు గోనె అంకయ్య వేణు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## రాజపేట మండలంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

*రాజపేట జనవరి 20 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ చల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతిరోజు చివరి పిరియడ్ లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను, తెలివైన విద్యార్థులకు ఎన్. ఎం. ఎం.ఎస్. స్కాలర్షిప్ సాధనకు తరగతులను నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులను అభినందించారు. చల్లూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయురాలు యూన్నీసిని అభినందించారు. చల్లూరు ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించి స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయురాలు వసంత ద్వారా వివరాల అడిగి తెలుసుకుని అభినందించారు. దూది వెంకటపురం ఉన్నత పాఠశాలలో వివరాలను ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు ప్రతిరోజు వేకువ జామున లేచి చదువుకోవాలని కోరారు.



# మున్సిపల్ చైర్మన్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి




**చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీ చైర్మన్ పదవులకు నేరుగా ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. సోమవారం మున్సిపల్ ఛాంబర్స్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవికి ప్రజలతో ఎన్నుకునేలా నేరుగా ఎన్నికలను నిర్వహించడం వల్ల మెరుగైన ఆశించిన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే సంకల్పంతో 73,74వ రాజ్యాంగ సవరణ చేస్తే దానికి తూట్లు పొడిచే విధంగా గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక, పంచాయతీ రాజ్ నూతన చట్టాలను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. చట్ట సవరణ వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అయి పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అధికారాలను ప్రభుత్వ అధికారులకు అప్పగించి పాలకవర్గాలపై అజమాయిషీ చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు విఫలమై భవిష్యత్తులో ద్వితీయ శ్రేణి నాయకత్వం రాకుండా పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న పురపాలక చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. తెలంగాణ చరిత్రలో గత ప్రభుత్వ విధానాల వల్ల పురపాలికలు చితికిపోయాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గత 11 ఏళ్లుగా పేరుకపోయిన టిడిఎస్ నిధులు రూ.2700 కోట్లు విడుదల చేసి ప్రజా పాలనకు దిష్ఠూచిగా నిలిచారన్నారు. నిధుల మంజూరు పట్ల ఛాంబర్స్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిధులను తక్షణం అభివృద్ధికి దోహదపడేలా రాష్ట్ర ఖజానా ద్వారా కాకుండా మున్సిపల్ సాధారణ నిధుల కింద ఖర్చు చేసే వెసలుబాటు కల్పించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరినటునట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐడి కార్డుల అందజేత




**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 20 (ప్రభాతవార్త)**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పిఆర్‌టియు టిఎస్ నిరంతరం పాటుపడుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులకు పిఆర్‌టియు ఆధ్వర్యంలో రూపొందించిన ఐడి కార్డులను సోమవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, జాలిగామ రామోహన్, నారాయణపురం ఎఇఓ గోళి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉదయ, వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, ఉష, నాయకులు నంద్యాల చలపతిరెడ్డి, దోర్నాల రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కాలం అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

## శ్రీ సంతు సేవాలాల్ మందిరం, బంజారా భవన్కు భూమి కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 20 (ప్రభాతవార్త)**

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర్, బంజారా భవన్‌కు 2 ఎకరాల భూమి కేటాయించాలని బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరంటోతు భిక్షపతి నాయక్, కరంటోతు శ్రీరామ్ నాయక్‌లు సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు. గతంలో సేవాలాల్ జయంతి సందర్భంగా మందిరం, బంజారా భవన్‌కు భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండలంలో 28 తండాలు, 15 వేల మంది లంబాడా జనాభా కలిగి ఉందన్నారు. సేవాలాల్ గుడికి, బంజారా భవన్‌కు భూమి కేటాయింపు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఆయన కలెక్టర్‌కు ఫోన్ చేసి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో మినీ బస్సు డిపోను ఏర్పాటు చేయాలి



**నేరేడుచర్ల జనవరి 10 (ప్రభాతవార్త)**

నేరేడుచర్ల లో మినీ బస్సు డిపో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సూర్యపేట జిల్లా ప్రధానకార్యదర్శిధూళిపాళధనుంజయనాయుడు కోరారు సోమవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొత్త బస్ స్టేషన్లు బస్ డిపోలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారని అందులో భాగంగా నేరేడుచర్లలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేసి ఈ నియోజకవర్గంతో పాటు సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యం అందరికీ అందుబాటులోకి వస్తుందని, అన్నారు ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని 90 శాతం గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఉచితపస్ సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు, ఈ సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లపూడి ఉపేందర్ బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కిరణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# రైతులహామీలుఅమలుఅయ్యేం తవరకు ఉద్యమం

**నేరేడుచర్ల జనవరి 20 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో రైతులకు ఇచ్చిన హామీలు అన్ని అమలయేంతవరకు పోరాటం చేస్తామని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగ యాదవ్, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త వంటెద్దు నరసింహారెడ్డిలు హెచ్చరించారు, సోమవారం నేరేడుచర్ల లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 21న ఉమ్మడి జిల్లా కేంద్రమైన నల్లగొండలో చేపట్టనున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 408 రోజుల పాలనలో 402 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు, రాష్ట్రంలో 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, రైతు భరోసా 15000, కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు, పెన్షన్ల పెంపు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం తదితరాల హామీలన్నీ విస్మరించారని విమర్శించారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు, బి ఆర్ఎస్ పాలన రైతు పక్షపాతంగా పేదల పక్షపాతంగా కొనసాగిందని పేర్కొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల సభ్యత కలిగి బలమైన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు, 45 లక్షల మంది రైతులకు కేవలం ప్రభుత్వం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని వివరించారు, మూడు కార్లకు రైతు భరోసా ఇవ్వలేదని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు, కెసిఆర్ పాలనలో రైతులకు 4.50 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు, రాష్ట్ర ప్రభుత్వానికి విధానపరమైన పాలనలేదని విమర్శించారు, ఈ సమావేశంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాగండ్ల శ్రీధర్, కడియం వెంకట్ రెడ్డి, పాలకీడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అనంత శ్రీనివాస్ గౌడ్, ఎల్లబోయిన లింగ యాదవ్, రాపోలు నవీన్, బొడ్డుపల్లి సుందరయ్య, వినాయక రావు, జట్టి వెంకన్న, ఇంజమూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి సంక్షేమ పథకాలపై గ్రామ సభలు

**చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ సందీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గణతంత్ర్య దినోత్సవ వేడుల సందర్భంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుపై నాలుగు రోజుల పాటు నిత్యం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 21న ఎల్లంబావి, కాట్రేవు, యనగంటితండా, చింతలగూడెం, కుంట్లగూడెం, ఖైతాపురం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించనున్నారు. 22న పెద్దకొండూరు, గుండ్లబావి, నేలపట్ల, అల్లాపురం, తూప్రాన్‌పేట, దామె, మసీదుగూడెం, ధర్మోజిగూడెం గ్రామాలు, 23న అంకిరెడ్డిగూడెం, ఆరెగూడెం, ఎస్.లింగోటం, పీపల్‌పహాడ్, మందోళ్లగూడెం, ఎల్లగిరి, చిన్నకొండూరు, 24న కొయ్యలగూడెం, పంతంగి, జైకేసారం, డి.నాగారం, దండుమల్కాపురం గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా సంక్షేమ పథకాలకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల బృందం అర్హులను గుర్తించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మందకృష్ణపై అనుచిత వాఖ్యలు చేసిన రాంమూర్తిపై చర్యలకు పోలీసులకు ఫిర్యాదు

**చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోరుకునే వారిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని, ఎమ్మార్పీఎస్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను హత్య చేస్తామని బెదింపులకు పాల్పడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం చౌటుప్పల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, చీమకుర్తి శ్రీనివాస్, ఎర్ర శంకర్, ఎర్ర గౌతమ్, గుడ్డేటి ప్రవీణ్, ఊదరి భాస్కర్, బర్రె సుధాకర్, ఊదరి రమేష్, కట్టెల లింగస్వామి, బొడ్డు గణేష్, ఆరుట్ల లింగస్వామి, బోయ సృజన్, ప్రదీప్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెర్కు సత్తయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సమకూర్చిన రూ.20 వేల నగదును ఆయన కుటుంబాన్ని సోమవారం పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం, సందగళ్ల సతీష్, చెరుకు లింగస్వామి, నల్ల నర్సింహా, చెరుకు పాండు, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు

## మున్సిపల్ వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, జనవరి 20 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుంచి 24 వరకు వార్డుల వారీగా ప్రత్యేక వార్డు సభలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నెల 21న లింగారెడ్డిగూడెంలోని 1వ వార్డుతో పాటు 4,7,9,20 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 22న 2,5,8,14,16 వార్డుల్లో, ఈ నెల 23న 3,6,10,17,19 వార్డుల్లో, ఈ నెల 24న 11,12,13,15,18 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా వార్డుల్లోని ప్రధాన కూడలిల్లో ఏర్పాటు చేసిన సభలను ప్రజలు సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి

*భువనగిరి, జనవరి 20 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ప్రాతిపదికన గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో జీఎంపీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం దయ్యాల నర్సింహ్మా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ సొసైటీలకు ఎన్నికలు, రెండవ విడత గొర్రెల పంపిణీ, ఉచిత వైద్యం, గొర్రెల భీమా, గొర్రెల కాపరులకు ఎక్స్ గ్రేషియా, ఫింఛన్లు మొదలైన గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారానికై రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన పోరాట



కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు సహకార సంఘం అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వ ఖర్చులతో ఓటర్ల జాబితా తయారుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుదుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి, కొండె శ్రీశైలం మద్దెపురం బాలనర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ,గెజిటెడ్ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి ,జనవరి 20 (ప్రభాతవార్త*

తెలంగాణ నాన్ గెజిటెడ్ ,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ గంగాధర్ , ఆర్డీవో కృష్ణారెడ్డ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారు ల, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, నూతన 2025 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ జే ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిజిఓ



అధ్యక్షులు నాగిరెడ్డి, జగన్మోహన్ ప్రసాద్ ,టి ఎన్ జి ఓ అధ్యక్షులు ధరణికోట భగత్ , టి ఎన్ జి ఓ కార్యదర్శి మహమ్మద్ కదీర్ ,కోశధికారి కె. శ్రీకాంత్ ,ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ ,శశికాంత్ గౌడ్, శైలజ ఆనంద్, కటకం సిద్దేశ్వర్, ఆసిప్, మోహన్ కుమార్, శ్రావన్ కుమార్, చంద్రారెడ్డి సంఘం సభ్యులు, టిజిఓ, టిఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

*బీబీనగర్ జనవరి 20, (ప్రభాతవార్త):*

మండలంలోని మహదేవపురం గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. అంతకుముందు శ్రీ వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల తహసీల్దార్



శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సివిల్ సప్లై అధికారి వనజాత, మండల ప్రత్యేక అధికారి సుహాసిని, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఆర్ఐ వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

*భువనగిరి రూరల్ జనవరి 20 (ప్రభాతవార్త*

:గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలోని నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. . ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



జనగాం పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేశం, కేశపట్నం రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప, బాల్ద ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపిటిసి రావమల్ల లక్ష్మిని, కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ, సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కొలను రామ్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దొడ్డి దొడ్డి భిక్షపతి, కొమురవెల్లి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

ట్రాన్స్కో, జన్కో, డిస్కాంలలో ఉన్న 20వేల మంది ఆర్టిజన్స్ వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ టీవీఏసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టిజన్స్ సోమవారం స్థానిక ఎస్ఇ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ జిల్లా చైర్మన్ మేడె మారయ్యలు మాట్లాడుతూ ఆర్టిజన్స్ కన్వర్షన్ చేయడంతో విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థికభారం పడదని అన్నారు. ఈ విషయమై గతంలో డిప్యూటీ సీఎం, ట్రాన్స్ కో, డిస్కాం సీఎండీలకు వినతిపత్రాలు అందజేయగా ప్రస్తుతం చర్చ నడుస్తుందన్నారు. కన్వర్షనా లేక స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం గ్రేడ్ చెంజ్, ఇంక్రిమెంట్లు ఇవ్వడమా అని చర్చ నడుస్తుందని కన్వర్షన్ చేయాలన్నదే మా డిమాండ్ అన్నారు. కన్వర్షన్ కోసం ఆర్టిజన్స్ అందరూ ఐక్యంగా ఉండాలని ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అధిగమించి ముందుకు సాగాలన్నారు. ఆర్టిజన్స్ కన్వర్షన్ సాధించేందుకు ఈ నెల 20 నుంచి 24వరకు రిలే దీక్షలు, ఫిబ్రవరి 3 నుంచి 13వరకు రాష్ట్ర జేఏసీ నాయకుల కన్వర్షన్ యాత్ర, 20న చలో విద్యుత్ సౌధ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి యేళ్ళ తరబడి పని చేస్తూ రిటైర్మెంట్కు దగ్గరవుతున్న ఆర్టిజన్స్ను వెంటనే కన్వర్షన్ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, వైస్ చైర్మన్ చినపంగి తిరుపయ్య, డివిజన్ చైర్మన్ ఎం.డి. రహమాన్, డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్, దోమట్టి మురహరి, వాంకుడోతు జీవన్, సీఐటీయు నాయకులు వెంకటనారాయణ, సిహెచ్.నాగేశ్వర్రావులు అన్నారు.

## గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 20, (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రత్యేక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జనవరి 26 నా ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభ నిర్వహించబడునో గ్రామల వారిగా గ్రామసభల జాబితాను విడుదల చేశారు. ఆయా తేదీలలో జరిగే గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు సంబంధించి వివరాలు గ్రామ సభ ముందు ఉంచబడతాయి. అంతేకాకుండా ఎవరైనా ఏ పథకం కోసమైనా లబ్ది చేకూరడం కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తే వారు గ్రామసభ లోనే ప్రత్యేకంగా ఏర్పరిచిన కౌంటర్లలో వారి దరఖాస్తులు ఇచ్చి రసీదు పొందవచ్చు అని తెలిపారు

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇస్తుంది

*మోత్కూర్ జనవరి 20 (ప్రభాతవార్త*



. ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు అర్హులైన పేర్లు జాబితాలో రానివారు మంగళవారం నుంచి గ్రామాలలో జరిగే గ్రామసభల్లో అర్హులైన వారంతా ఇందిరమ్మ ఇళ్ల కోసం, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. జాబితాలో పేర్లు రాలేదని కంగారు పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అంచలవారీగా ఇచ్చుతీరుతోందని పేర్కొన్నారు. తొలిదశలో ఉపాధి హామీలో పని చేసే కూలీలకు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందిస్తుందని చెప్పారు. రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని సామెల్ వివరించారు. ప్రతిపక్షాలు చేసే ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని, విమర్శలను ఎవరు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని వివరించారు. ఈ విషయంలో ఎవరేమి చెప్పినా, ఎవరు ఎన్ని చెప్పినా నమ్మాల్సిన అవసరం లేదన్నారు.

# నేటి నుంచి గ్రామ సభలు ప్రారంభం

*తిరుమలగిరి జనవరి 20 (ప్రభాతవార్త).*

తిరుమలగిరి మండలంలోని నేటి నుండి నాలుగు టీంలుగా గ్రామసభలు నిర్వహిస్తామని తాసిల్దార్ హరిప్రసాద్ ఒక ప్రకటనలు తెలిపారు ఇట్టి అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 1. తాసిల్దార్ టీం 2. వ్యవసాయ అధికారి టీం 3. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టీం 4. మండల పరిషత్ అధికారి టీం లో వారీగా 21.01.2025 రోజున గుండెపూరి, తొండ తాటిపాముల, వెలిశాల, జలల్ పురం, ఈ గ్రామాల్లో నేడు గ్రామసభలు జరుగును. ఆయన తెలిపారు

## నేటి నుండి మున్సిపాలిటీలో ఇంద్ర మైండ్లు రేషన్ కార్డులపై గ్రామసభలు.

*తిరుమలగిరి జనవరి 20 (ప్రభాతవార్తా*

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 2. రైతు భరోసా, 3. కొత్త రేషన్ కార్డులు, 4. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలులో భాగంగా నేటి నుండి 24వ తేదీ వరకు వార్డుల వారీగా గ్రామ సభలను నిర్వహించనున్న మున్సిపల్ కమిషనర్ వెంకట మణికరణ తెలిపారు ఈ కార్యక్రమాలకు ఆయా వార్డుల కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనగలరు. ఆయన తెలిపారు.

# గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

## సంక్షేమ పథకాలు అందాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, జిల్లాలోని ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు పంచాయతీ సెక్రెటరీలతో వేబిక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల పై ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభ నిర్వహణ గురించి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలకు జనవరి 26న ప్రారంభించిన నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా సమయపాలన పాటిస్తూ సభలు నిర్వహించాలని ఎక్కడా ప్రజలకు అసౌకర్యంగా ఉండకూడదని అధికారులు అందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలని గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్ను నందు వ్రాయాలని తెలిపారు. గ్రామ సభలకు ఉశ్రుత ప్రచారం



చేపట్టాలని ఒక రోజు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామసభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వివరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాణ పత్రాలను సురక్షితంగా ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ తెలిపారుడేటా ఎంట్రీ కార్యక్రమం జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభించాలని, రేపు జిల్లాలో 142 గ్రామపంచాయతీలలో , ఐదు మున్సిపాలిటీలలోని 36 వార్డులలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్లో డి ఆర్ డి ఓ ,సీఈఓ వి వి అప్పారావు ,డిపిఓ నారాయణరెడ్డి, డి సి ఎస్ ఓ రాజేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

## -సమావేశంలో అధికారుల వెల్లడి

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త

ప్రభుత్వం ఈనెల 26 నుండ అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్కార్డులు, అత్మీయ భరోసాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, ఎవరు అందోళన చెందాల్సి న అవసరం లేదని సంయుక్త సమావేశంలో అధికారులువెల్లడించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరిబాబు అధ్యక్షతన రెవిన్యూ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్అధికారుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులపై 16 నుండి20 వరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక టీమ్లతో పరిశీలన చేశామని, 21 నుండి 24 వరకు గ్రామసభ, వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజల అమోదంతీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం సుమారు 75,800 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.కొత్త రేషన్కార్డులు, రేషన్కార్డుల్లో మార్పులు, చేర్పు ల కోసం సుమారు 10,300 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా తెల్లకాగితాలపై ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు. గ్రామసభలు నిర్వహించే సమయంలో కూడా దరఖాస్తులు తీసుకోవడంజరుగుతుందని, రైతు భరోసా పథకంలో సుమారు 600 ఎకరాలు వ్యవసాయ తర



భూములుగా గుర్తించినట్లు తెలిపారు. అత్మీయ భరోసా పథకంలో లబ్దిదారులు ఉపాధి హామీ జాబ్కార్డు కలిగి ఉండి, 2023-24 సంవత్సరంలో 20 పనిదినాలు చేసి ఉండాలని, వారి పేరిట ఎలాంటిభూములు ఉండకూడదని, అలాంటి వారే లబ్దిదారులుగా గుర్తించబడుతారన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూపట్టణంలో 20,725 ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 14,582 మంది అసలు ఇళ్లు లేని వారిగా గుర్తించినట్లు తెలిపారు.కొత్త రేషన్కార్డుల కోసం 1605 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. 21 నుండి 24 వరకు రోజుకు 12 వార్డుల చొప్పున వార్డు సభలునిర్వహించి ఎంపిక చేపడుతామని, కాగా లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు జవహరాల్,సురేష్కుమార్, పుష్పలత, మిర్యాలగూడ ఎండిఓ శేషగిరిశర్మ, అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, బి.సత్యనారాయణ, శ్యామ్,మిర్యాలగూడ ఎంపిఓ మాతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ మున్సిపాల్టీ పరిధిలో 21నుంచి 24 వరకు వార్డు సభలు

హుజూర్నగర్టౌన్ జనవరి 20 ప్రభాతవార్త

హుజూర్నగర్ మున్సిపాల్టీ పరిధిలో వివిధ వార్డుల్లో ఈనెల 21 నుంచి 24 వరకు వార్డుల వారీగా వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ వార్డు సభలలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గతంలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను వార్డు సభలలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఆయా వార్డులలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులుజాబితాలో పేర్లను సరిచూసుకోవాలని తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలో వార్డుల వారీగా మొదటి వార్డులో ఈనెల 21న ఉదయం 8గం.లకు దద్దనాలచెరువు కాలనీ సమీపంలోని వినాయక దేవాలయం ఖాళీ స్థలంలో, 2వ వార్డులో 21న ఉదయం 8గం.లకు నలమాద జగన్ ఇంటి సమీపంలో, అలాగే 3వ వార్డులో ఈనెల 21న 11 గం.లకు ఎన్జీవోస్ కాలనీలో గల మున్సిపాల్టీ ఖాళీ లే అవుట్ స్థలంలో, 4వ వార్డులో అదేరోజు 11గం.లకు పద్మశాలీభవన్ నందు, 5వ వార్డులోమధ్యాహ్నాం 3గం.లకు వర్తక సంఘం భవన్లో నిర్వహిస్తారని తెలిపారు. 6వ వార్డులో 21న ముత్యాలమ్మ దేవాలయం సమీపంలో 3గం.లకు, 7వ వార్డులో మధ్యాహ్నాం 3గం.లకు శివాలయం గుడి వద్ద, 8వ వార్డులో ఈనెల 22న ఉదయం 8గం.లకు గోవిందపురం కళావేదిక వద్ద, అదేరోజు 9వ వార్డులో 8గం.లకురామాలయం దేవాలయం వద్ద, 10వ వార్డులో ఉదయం 11గం.లకు గచ్చుబాయి సమీపంలో, 11వవార్డులో ఉదయం 11గం.లకు ఎస్సీ కమ్యూనిటి హాల్నందు,12వ వార్డులో మధ్యాహ ్నం 3గం.లకు మగ్దూంనగర్ గ్రామంలో, 13వ వార్డు మధ్యాహ్నాం 3గం.లకు అంగన్వాడి స్కూల్ నందు, 14వ వార్డులో మధ్యాహ్నాం 3గం.లకు యుపిఎస్సీ నెం.2 పాఠశాల నందు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే 15వ వార్డులో ఈనెల 23న ఉదయం 8గం.లకు యుపిఎస్సీ నెం.1 పాఠశాలలో,16వ వార్డులో ఈనెల 23న 8గం.లకు పీర్లచావిడి వద్ద, 17వ వార్డులో ఉదయం 11గం.లకు పాత యాదవ బజార్నందు, 18వ వార్డులో ఉదయం 11గం.లకుకనకమహాలక్ష్మి ఫంక్షన్హాల్ నందు, 19వ వార్డులో మధ్యాహ్నాం 3గం.లకు యల్లావుల కృష్ణ ఇంటి దగ్గర, 20వ వార్డులో మధ్యాహ్నాం 3గం .లకు స్థానిక కౌన్సిలర్ఇంటి సమీపంలో, 21వ వార్డులో మధ్యాహ్నాం 3గం.లకు సాయిబాబా గుడి కళ్యాణమండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 22వ వార్డులో ఈనెల24న ఉదయం 8గం.లకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద, 23వ వార్డులో ఉదయం 8గం .లకు ఎన్ఎస్పి క్యాంప్ ప్రాథమిక పాఠశాల నందు, 24వ వార్డులోఉదయం 11 గం.లకు మిర్యాలగూడ రోడ్డులోని బిసి హాస్టల్లో, 25వ వార్డులో ఉదయం 11గం.లకు మార్కెట్యార్డు నందు, 26వ వార్డులో మధ్యాహ్నాం 3గం.లకు మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన రవి ఇంటి వెనుక భవనంలో, 27వ వార్డులో మధ్యాహ ్నం 3గం.లకు కనకదుర్గ పూసల సంక్షేమభవన్నందు, 28వ వార్డులో మధ్యాహ్నా ం 3గం.లకు, మాధవరాయినిగూడెం ప్రాథమిక పాఠశాలలో వార్డుసభను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రజలందరు ఆయా వార్డులలో అర్హుల జాబితాను పరిశీలించుకొని సందేహాలు నివృత్తి చేసుకొని ఏదైనా ఇబ్బందిఉంటే సంబంధిత అధికారులకు తెలిపాలని ఆయన కోరారు.

## వాసవి మాత పారాయణం జిల్లా ఇన్ చార్జి గా కందిబండ వాసంతి

నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త



వాసవి మాత పారాయణం జిల్లా ఇన్ చార్జి గా నేరేడుచర్లకు చెందిన ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు కందిబండ వాసంతి నియామక కాగా మండలంలోని సోమప్ప దేవాలయంలో జరిగిన జిల్లా క్యాబినెట్ ప్రమాణస్వీకారోత్సవంలో ప్రమాణ స్వీకారం చేశారు, వాసంతి 2018 సంవత్సరంలో నేరేడుచర్ల వనిత క్లబ్ అధ్యక్షురాలిగా, 2019 సంవత్సరంలో జోన్ చైర్మన్ గా, 2020 నుండి 2023 సంవత్సరంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా పని చేశారు, ఉత్తమ ప్రెసిడెంట్ గా, ఉత్తమ జోన్ చైర్మన్ గా అవార్డులనుఅందుకున్నారు ప్రస్తుతం ఆర్యవైశ్య మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు, వాసవి వనితా క్లబ్బుల కి ఆర్యవైశ్య మహిళా సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వాసవి మాత పారాయణం డిస్టిక్ ఇన్చార్జిగా నియమించగా ప్రమాణ స్వీకారం చేశారు,

## బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త

నేరేడుచర్లలో సోమవారం రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ సలహాదారులుగా ఇంజమూరు జానయ్య ,ఇంజమూరిమల్లయ్య, వల్లూరి బిక్షం,అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు నన్నే పంగ శీను, ప్రధాన కార్యదర్శి ఒగ్గు సైదులు, కుర్రి వెంకన్న కార్యదర్శి, కోశాధికారి య డవల్లి సందీప్, కార్యవర్గ సభ్యులు రాంబాబు, తుమ్మ కొమ్ము సైదులు మట్టయ్య, కామాల నాగేష్, సురేష్ ల ను ఎన్నుకున్నారు



## క్రీడల్లో ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

### -ముగిసిన మండలస్థాయి క్రీడా పోటీలు

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త

యువత చదువుతో పాటు క్రీడల్లో పట్టు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని గాంధీపార్క్ పాఠశాల హెచ్ఎం కురవనాయక్ అన్నారు.గత రెండు రోజుల నుండి మన మిర్యాలగూడ అర్గనేజేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి 8వ తరగతి బాలికల క్రీడలు సోమవారంతో ముగిశాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్లుకు ప్రథమ-జడ్పిహెచ్ఎస్ బాలికల హైస్కూల్కు 20వేలు, షీల్డ్, ద్వితీయ-జడ్పిహెచ్ఎస్ యాద్గార్పల్లికి 15వేలు, షీల్డ్, తృతీయ-జడ్పిహెచ్ షాబునగర్ జట్టుకు 10వేలు, షీల్డ్, నాల్గవ బహుమతి-గాంధీపార్క్ జట్టుకు 5వేలు, షీల్డ్ను అర్గనైజేషన్ సభ్యులు మన్నెం శ్రీధర్రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్గనైజేషన్ సభ్యులు జయంతి, పిడిఇలు ఇందిర, మనోహరి, బాల్తి వెంకటరత్నం, శ్రీనివాస్రెడ్డి, పిఇటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రేఖ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**అడ్డగూడూరు, జనవరి 20 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామ కారోబార్ పులిమామిడి అంజయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రేఖ ఫౌండేషన్ ఛైర్మెన్ రేఖ సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. ఆమె వెంట ఫౌండేషన్ సభ్యులు పోరెల్ల విప్లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ భరోసా పథకం అమలు చేయాలి

**మోత్కూర్ జనవరి 20 ప్రభాతవార్త.**
మున్సిపాల్టీ పరిధిలో ఉన్న వ్యవసాయ పేద కూలీలకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింప చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రోజున ఆయన మోత్కూర్ పార్టీ కార్యాలయంలో




పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలో దాదాపు నాలుగువేల కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని, మేజర్ గ్రామ పంచాయితీ తో పాటు, బుజిలాపురం, కొండగడప, గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేయడంతో, ఉపాధి హామీతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా పోయిందని, దీనివల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోత్కూర్ మున్సిపాల్టీ మొత్తం కూడ వ్యవసాయ ఆదారిత ప్రాంతం కావడంతో, మున్సిపాల్టీ పరిధిలో ఇప్పటికే నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికి 12 వేల రూపాయలు ఇస్తామని, హామీ ఇచ్చి, అమలుకు వచ్చే సరికి మున్సిపాల్టీ పరిధిలోని నిరుపేద కూలీలకు వర్తించకుండా ఉపాధిహామీ జాబ్ కార్డు లింక్ పెట్టడం సరికాదని, ప్రభుత్వం మున్సిపాల్టీ పరిధిలోని పేదలకు కూడ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నేటి నుండి గ్రామ సభలు

**మోతె .జనవరి 20, ప్రభాతవార్త.**
.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకై గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ సంఘమిత్ర,ఎంపీడీవో ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి 24వ తేదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కు సంబంధించి గ్రామ సభలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నల్లబ్యాడ్జీలతో నిరసన

**మోతె.జనవరి 20 ప్రభాతవార్త.**
.రంగారెడ్డి జిల్లా,తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె. రాములు పై ఆరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ కఠిన చర్యలు తీసుకోవాలని మోతె మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఫ్) డిమాండ్ చేసింది. సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి డి. లాలు గారు, మండల అధ్యక్షులు ఏలె శీనయ్య , మండల ప్రధాన కార్యదర్శి డి. నరేందర్ తదితరులున్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**భువనగిరి రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ప్పటికీ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వారి సంక్షేమానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యము చేయక



ుండా కల్లుగీత కార్మికుల సంక్షేమానికి గత రెండు సంవత్సరాల నుండి బకాయి పడిన సుమారు రెండు కోట్లు ఎక్స్ గ్రేషియాలను బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని,నందనంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ నీర కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. చేతి చేతివృత్తులలో అతి ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని గీత కార్మికులు తమ జీవన ఉపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో మన జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు చేస్తున్నారని ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా ప్రమాదానికి గురైనవారందరికీ ఎక్స్ గ్రేషియాలు ప్రకటించారు.కాని ప్రభుత్వము వాటికి నిధులు కేటాయించకపోవడంతో అట్టి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలని కోరారు. చెరుకు బాలరాజు, మారగోని అశోక్, నిడిగొండ బాలరాజు,కుర్మిండ్ల ఈశ్వర్, మిట్ట శంకరయ్య, పబ్బతి మల్లయ్య, బత్తిని సత్యనారాయణ, బీసు సత్తయ్య, పంజాల నరసయ్య చెరుకు మల్లేష్,వరకాల అంజయ్య,పూజారి కుమార స్వామి,వంజాల సైదులు,సూదగాని సత్య రాజయ్య, ఎరుకలి పాపయ్య,బుడిగె బిక్షపతి, బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్,గాజుల మల్లేష్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు,వివిధ సొసైటీ అధ్యక్షులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గుండాల జనవరి 20 ప్రభాతవార్త**
: గుండాల మండల కేంద్రంలోని తెలంగాణఆదర్శ పాఠశాలలో 2025 2026 విద్యా సంవత్సరానికి గాను 6 వతరగతిలో 100 సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి రాము తెలిపారు.6వ తరగతితోపాటు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు జనవరి 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఓసీ విద్యార్థులకు 200, బీసీ, ఎస్సీ, ఎస్టీ , పిహెచ్ సి,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.ఏప్రిల్ 13వ తేదీన 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు, 7వ తరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంట ల నుండి 4 గంట ల వరకుప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## క్రీడాకారుల ఎంపిక

**ప్రభాతవార్త , నడిగూడెం(సూర్యాపేట)**



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు 5వ జోనల్ పోలీస్ సూర్యాపేట, నల్గొండ జిల్లాల పోలీసు సిబ్బందికి క్రీడలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2025 కు పోలీసు క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన సూర్యాపేట, నల్గొండ జిల్లాల పోలీసు క్రీడాకారులకు ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినారు. ఎంపిక కాబడిన ఉమ్మడి జిల్లా పోలీసు క్రీడాకారుల జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో జట్లు, జావెలిన్ త్రో, హై జంప్, లాంగ్ జంప్, షార్ట్ పుట్, షటిల్ బాల్, బ్యాడ్మింటెన్, పరుగు పందాలు, టగ్ ఆఫ్ వార్ పోటీలకు జట్లు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, నల్గొండ ఆర్ ఐ లు లు హరిబాబూ, శ్రీనివాస్, ఆర్ ఎస్ ఐ లు సురేష్, రాజశేఖర్, ఎం.అశోక్, కె.అశోక్, సాయిరామ్ సిబ్బంది ఉన్నారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**తుంగతుర్తి.జనవరి 21. ప్రభాతవార్త**




ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ఈ మహాసభలో పార్టీ నిర్మాణం కర్తవ్యాల గురించి చర్చించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు ఈ మహాసభలకు సిపిఎం పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధివిధానాలను చర్చించి ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే విషయంలో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేసే విధానాలను ప్రజలకు వివరిస్తా రాణిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అయినందున ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం చేత ప్రజలు తీవ్రమైన నిరాశలో ఉన్నారనిఅన్నారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం పార్టీ చేసే విధివిధానాలను రూపొందించి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ మహాసభలు రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగించే దిశలో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్. మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్. జాజిగల్ల ముత్తయ్య. మేడ ప్రభాకర్. నాగయ్య. మల్లయ్య లింగయ్య. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

**నూతనకల్.... జనవరి 20 ప్రభాతవార్త..**
. మండల పరిధిలోని పెద్ద నేమిలా గ్రామానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్ల



పథకాలు అమలు కొరకై జరిగే గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొంటారని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు

**తుంగతుర్తి. జనవరి 21. ప్రభాతవార్త**
మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా



మైనర్ లకు కాలేజీ విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోబడిన వారికి ఎట్టి పరిస్థితుల లోను తమ తల్లిదండ్రులు పిల్లలకువాహనాలు ఇవ్వవద్దని ఇచ్చిన ట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని అన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కవ్యక్తి డ్రైవింగ్ లైసెన్సు ,హెల్మెంటు ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు కలిగి ఉండాలని కోరారు. సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతు నందునప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు కొత్త నెంబర్ల నుంచి ఫోన్లు చేసి.ఓటిపి నంబర్లు గాని ,బ్యాంక్ అకౌంట్ గాని ఆధార్ కార్డు నెంబర్ గాని అడుగుతే ఇవ్వవద్దని పోలీసులకు తెలియపరచాలని అన్నారు నేడు పట్టణాల్లో కాకుండా గ్రామాల్లో సైతం డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తిఎసై ఇన్స్పెక్టర్ రుద్ర క్రాంతి కుమార్ పోలీస్ సిబ్బంది.వెంకన్న, సతీష్ సైదులు రాజు తదితరులు పాల్గొన్నారు